ANDHRA JYOTI, Vijayawada Regd No. H. 543

File Copy

Telephone 4343

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121234

సంపుటి 9 : సంచిక 114 విజయవాడ, అక్టోబరు 26, 1968 శనివారం 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, బో.బా.నెం. 334 విజయవాడ-2.

మగవారు, మగువలు

సిడ్నీ, అక్టోబర్ 25 — మగ ద్రయివర్లకంటె ఆడ ద్రయివర్లు భద్రంగా కార్లు నడుపుతారని ఆస్ట్రేలియాలోని పరిశోధనాల ద్వారా వెల్లడయినది ఆడ ద్రయివర్ల కంటె మగ ద్రయివర్లు ఎనిమిది రెట్లు హెచ్చుగా ప్రమాదాలకు లోనవుతున్నారని ఈ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి

విజయవాడవద్ద మూడుకోట్లతో పాలపొడి ఫ్యాక్టరీ స్థాపన

జనవరి ఆఖరునాటికి ఉత్పత్తి ప్రారంభం కానున్నట్టు రాష్ట్ర వ్యవసాయ మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 25—

విజయవాడ వద్ద మూడు కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న పాలపొడి ఫ్యాక్టరీలో జనవరి ఆఖరునాటికి ఉత్పత్తి ప్రారంభం కాగలదని భావిస్తున్నట్టు వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీ రోజువారీ ఉత్పత్తి ప్రమాణం రెండు లక్షల టన్నులు. విక్యరాజ్య సమితి శిశు సంక్షేమ విధి సహకారంతో సమృద్ధమైన పాల ప్రాజెక్టును అమలుపరచడంవల్ల ఈ ఫ్యాక్టరీ సంస్థాపనకు అవకాశాలు ఏర్పడ్డాయి.

కృష్ణా, గుంటూరు డెల్టా ప్రాంతాలలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు సహకారకమౌతుందని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు

వర్షాధారంగా వరిసేద్యంచేయడం రైతులలో అధికశాతాన్ని పొందుతున్నదని, ఆ పద్ధతిపై దాదాపు అయిదు లక్షల ఎకరాలలో వరి పండిస్తున్నారని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

ఈ పద్ధతి సాగువల్ల నీటిని పొదుపు చేయవచ్చునని సాధారణంగా ఒక ఎకరాకు కావలసినంత నీటిని మూడునుంచి అయిదెకరాల సేద్యానికి వినియోగించవచ్చు అని అయన ప్రకటించారు.

నాగార్జునసాగర్ క్రింద దాదాపు 60 వేల ఎకరాలు వర్షధార సేద్యం ద్వారా సాగు అవుతున్నవని. కె. సి. కెనాల్ ప్రాంతాలలో మూడులక్షల ఎకరాలు, మధ్య పెన్నా క్రింద ఒక లక్ష ఇరవై వేల ఎకరాలు ఇదే పద్ధతిపై సాగుఅవుతున్నవని అయన తెలిపారు.

ఈ మెట్ట సేద్యానికి ఆధారం వర్షమే నని. వర్షాధారం ఏర్పడినప్పుడు ప్రాజెక్టుల నుంచి ప్రవహించే వరదనీటిని ఉపయోగించవచ్చునని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

కొత్త ప్రాజెక్టుల క్రింద భూములను వర్షాధార సేద్యంద్వారా సాగుచేసి, మెట్ట పెరులను పండించవచ్చునని. మాగాణి సాగువలె భూముల బాగుసేత పూర్తి అయ్యే వరకు రైతులు వేచివుండవలసిన అవసరం వుండదని అయన వివరించారు.

బొగ్గు ఎగుమతిని నిషేధించడం ద్వారా అడవుల నరకివేతను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఎగుమతి అవసరాలకు బొగ్గు ఉత్పత్తికి అడవుల నరికివేయడాన్ని పూర్తిగా నిషేధించారు

అటవీ సంపదను కాపాడడానికి ఈ చర్య అవసరమైనట్టు మంత్రి వివరించారు. అడవులను దగ్ధం చేయడాన్ని స్థానికావసరాలు తీర్చుకొనడానికి మాత్రమే అనుమతించగలమని. బొగ్గుగనుల నుంచి ఉత్పత్తిచేసిన బొగ్గు వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అయన అన్నారు.

ఇంధనంగా ఉపయోగపడగల నీమ తుమ్మ తోపులను పెంచే కృషిని చేపట్టవలసిందిగా పంచాయతీలకు సంహా విచ్చినట్టు అయిన తెలిపారు.

150 వేల కిలోగ్రాముల పొగాకు కొనుగోలుకు ఐ. ఎల్. టి. డి. సమ్మతి

— రాష్ట్రమంత్రి శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, 25—

ఇండియన్ లీఫ్ టుబాకో కంపెనీవారు 150 వేల కిలోగ్రాముల పొగాకును కొనుగోలు చేయడానికి అంగీకరించారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడిక్కడ చెప్పారు

రైతులు తమ విల్వలను స్థానిక వ్యాపారులకు అమ్మడానికి త్వరపడరాదని అయన విజ్ఞప్తి చేశారు.

ఐ.ఎల్. టి.డి. కంపెనీ కిలోగ్రాము 130 పైసలు చొప్పున కొనడానికి అంగీకరించినదని, స్థానిక వ్యాపారి 30 నుంచి 60 పైసలు మాత్రమే చెల్లిస్తున్నాడని వ్యవసాయ మంత్రి చెప్పారు.

అమ్ముడు కాకుండా మిగిలిపోయిన పొగాకు మొత్తం నాలుగు లక్షల కిలోగ్రాములు వుండగలవని అయన అన్నారు.

పొగాకు వాణ్యతనుబట్టి మరింత ఎక్కువ విల్వలను కొనుగోలు చేయడానికి ఐ. ఎల్. టి. డి. కంపెనీ అంగీకరించినట్టు శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

అమ్ముడు కాకుండా మిగిలిపోయిన పొగాకు నిల్వలను విక్రయించడానికగల మార్గాలను అన్వేషించేనిమిత్తం రైతులు, వ్యాపారుల సమావేశాన్ని 29వ తేదీన శ్రీ తిమ్మారెడ్డి ఏర్పాటు చేస్తున్నారు.

హైదరాబాద్, అక్టోబరు 25— 1967 మార్చి 18 వ తేదీన ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రథమ సమావేశాన్ని. 1967 మార్చి 21 వ తేదీన ప్రారంభమైన రాష్ట్ర శాసనమండలి 14 వ సమావేశాన్ని అక్టోబర్ 23 వ తేదీనుంచి ప్రొరోగ్ చేస్తూ గవర్నర్ ఉత్తరువు చేశారు.

లోకంతీరు



"గాలీవాన రాబోతోందని నిషేపంలాంటి గొడుగు ఆఫీసుకితీసికెళ్లి ఎక్కడో పారేసుకొచ్చారు ఇలాంటిగాలికబుర్లు నమ్మవద్దని నేను చెప్పానా?"

కాకినాడలో తుపాను సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 25 — పెనుగాలితో కూడిన వర్షం కాకినాడ కోస్తా ప్రాంతానికి కూడా తాకవచ్చుననే దృష్ట్యా జిల్లా కలెక్టరు పౌరులకు నేడు హెచ్చరిక జారీచేశారు.

పల్లపు ప్రాంతాలలో నివసించేవారు అవసరాన్నిబట్టి ఖాళీచేయవలసి వుంటుందని, నేటినుంచి మూడురోజుల వరకు అగ్నిమాపక శాఖ యంత్రాలు సముద్రంలోకి వేటకు పోరాదని కలక్టరు తెలియజేశారు.

పల్లపు ప్రాంతాలలో నివసించేవారిని ఖాళీ చేయించుటకు తగు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటుకు చర్యలు

రెండు బిల్లులను పార్లమెంటు శీతాకాల సమావేశంలో ప్రవేశపెట్టే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

అస్సాంలో భాగంగా స్వయం నిర్ణయాధికారంగల గిరిజన రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న నిర్ణయం అమలుకు రెండు బిల్లులను వచ్చే పార్లమెంటు శీతకాల సమావేశంలోనే ప్రవేశపెట్టాలని హోం మంత్రిత్వశాఖ సంకల్పించింది.

ఆ రెండు బిల్లులలో ఒకటి రాష్ట్రం పునర్వ్యవస్థీకరణకు పార్లమెంటుకు అధికారం ఇవ్వడానికి ఉద్దేశించినది. అయితే ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలలో సభ్యులు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించవలసివుంది. తరువాత రాష్ట్ర శాసనసభలలో 50 శాతం కంటే తగ్గకుండా ఆ బిల్లును ఆమోదించవలసి వుంది.

ప్రభుత్వానికి ఇవ్వబడిన అధికారాల మేరకు స్వయం నిర్ణయాధికారంగల గిరిజన రాష్ట్రం ఏర్పాటుకు రెండవ బిల్లును ప్రవేశపెట్టాలని సంకల్పించారు.

రాజ్యాంగ సవరణకు ఉద్దేశించిన ఏ బిల్లునైనా వచ్చే పార్లమెంటు సమావేశంలోనే ఆమోదింపజేయాలని ప్రస్తుతం యోచిస్తున్నారు.

పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన బిల్లును పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో చేపట్టడం జరుగుతుంది.

స్వయం నిర్ణయాధికారం గల గిరిజన రాష్ట్రం కనీసం వచ్చే సంవత్సరం మే-జూన్ నెలలోనైనా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ బిల్లును బడ్జెట్ సమావేశంలో చేపట్టాలని నిర్ణయించారు.

సెంట్రల్ అర్జెంటీనాలో తీవ్ర భూకంపం

బ్యూనోస్ ఎయిర్స్, అక్టోబర్ 25— సెంట్రల్ అర్జెంటీనాలో నిన్న తీవ్రంగా భూమి కంపించింది. అయితే భూకంపంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం ఎంతమేరకు జరిగినదీ వివరాలు తెలియరాలేదు.

పశ్చిమ అర్జెంటీనాలో మెన్‌డోజా నుంచి అందిన తొలి వార్తల ప్రకారం భూమి సుమారు 50 సెకండ్లసేపు తీవ్రంగా కంపించింది.

ఇక్కడకు 435 మైళ్ళ దూరంలో వున్న కోర్డోబాలో రెండుసార్లు భూమి కంపించింది.

చతుర్థ ప్రణాళిక ముసాయిదా : ఢిల్లీలో చర్చలు

1969-74 సంవత్సరాలకు సంబంధించిన చతుర్థప్రణాళిక ముసాయిదాపై, 1969 - 70 రాష్ట్ర వార్షిక ప్రణాళికలపై ఇక్కడ ప్రాథమిక చర్చలు ప్రారంభమైనాయి.

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

ఈ చర్చలకు పరిశీలక బృందాల నివేదికలు ప్రధానాంశాలుగా వుంటాయి. ఇవి నవంబర్ 20 వ తేదీవరకు కొనసాగుతాయి

పరిశీలక బృందాల నివేదికలలో పంచాయితీ వ్యవసాయం. ఆహారం. సమాజాభ్యుదయం. ప్రజా సహకారం, నీటిపారుదల. విద్యుచ్ఛక్తి. సహకారోద్యమం, భారీ. మధ్య రకం పరిశ్రమలు, గ్రామ, లఘు పరిశ్రమలు. రహదార్లు, రోడ్డు రవాణా, యాత్రాభివృద్ధి. విద్య మున్నగు శాఖలకు సంబంధించినవి.

ఇవికాక, చతుర్థ ప్రణాళికలోని ఇతర విషయాలకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించడానికి మరి పదహారు పరిశీలక బృందాలను ప్లానింగ్‌కమిషన్ నియమించింది. ఈ పరిశీలక బృందాల నివేదికలు కూడా చర్చకు వస్తాయి.

శుభ సందేశం

విజయవాడలో కృష్ణా పుష్కర పారిశ్రామిక సాంస్కృతిక, వ్యాపారపారిశ్రామిక ప్రదర్శనం 1968 నవంబరు 10 వరకు పొడిగించబడినదని 26-10-68 నుండి ప్రతిరోజూ ఒకటి రెండు వింత వినోద కార్యక్రమములు ఎగ్జిబిషన్ ఆవరణలో ఉచితంగా ప్రదర్శింపబడునని తెలియజేయ సంతోషిస్తున్నాము

కె రాజగోపాల్ ప్రసాద్ అండ్ కంపెనీ.

గ్రామ్స్: "ABHYUDAYA" ఫోన్: H.O. 1557 P.P. B.O. 6661 P.P.

అభ్యుదయ ఫైనాన్స్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్,

(ఇండియన్ కంపెనీల చట్టం 1956 క్రింద స్థాపించబడినది)

27-10 68 న చేంబర్ ఆఫ్ కామర్స్ కెదురుగా చుంచూరువారి భవనంలో గుంటూరు ఆఫీసు ప్రారంభం ॥

1-11-68 న గాంధీనగరం, 17/191. ఎర్నేని భవనం (న్యూ ఇండియా హోటల్ కెదురుగా) 2 వ అంతస్థులో విజయవాడ ఆఫీసు ప్రారంభం ॥

పై పేరుగల ఫైనాన్షియల్ అండ్ క్రెడిట్ సంస్థ ఇండియన్ కంపెనీల చట్టము ననుసరించి గౌరవనీయులైన సభ్యులచే స్థాపించబడినది. ఆర్థికంగా సుస్థిరమై, భద్రతకు. హామీకి, స్థిరత్వానికి ప్రశంస లందుకుంటున్న ఈ సంస్థ అనుభవముగల మేనేజిమెంటు క్రింద ఉత్తమ పద్ధతులలో చిట్‌ఫండ్స్ నిర్వహిస్తూంది. ఈ క్రింది క్రొత్త చీటీలకు ప్రజల నుంచి అందాలు కోరబడుచున్నవి.

నెలవారి చీటీలు

నెల చందా	మొత్తం నెలలు	మొత్తం సభ్యులు	చీటీ విలువ
రు. 50	20	20	రు. 1,000
రు. 100	20	20	రు. 2,000
రు. 200	20	20	రు. 4,000
రు. 250	20	20	రు. 5,000
రు. 500	20	20	రు. 10,000
రు. 750	20	20	రు. 15,000
రు. 1,000	20	20	రు. 20 000
రు. 500	30	30	రు 15,000
రు. 50	40	40	రు 2 000
రు. 100	40	40	రు 4 000
రు. 250	40	40	రు 10 000
రు. 500	40	40	రు 20 000
రు. 760	40	40	రు 30 000

రోజువారి చీటీలు

రోజు చందా	మొత్తం సభ్యులు	మొత్తం నెలలు	చీటీ విలువ
రు. 5	100	100	500
రు. 10	100	100	1000

దీర్ఘకాలపు స్వల్పకాలపు రోజువారీ చీటీలకు సంబంధించిన వివరములకు దరఖాస్తు ఫారములకు పై ఆఫీసులందు గాని ఏజంట్లు ఇన్‌స్పెక్టర్ల నుండి గాని పొందవచ్చును

రాష్ట్రంలోని వివిధ ప్రదేశములలో పై కంపెనీ కార్యాలయములు స్థాపించబడుచున్నవి కాబట్టి ఏజంట్లు ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి

SUVARNA



విజయవాడ — శ్రీ సరస్వతీలో
28-10-68 వరకు ప్రతి రోజూ 5 ఆటలు
ఉ: 9, మ: 2, సా: 6, రా: 10, అర్ధరాత్రి 1-30 గంటలకు

- ఉత్తమమైన పనామా చల్లగా సున్నితంగా, తాజాగా, సువాసనగల పనామా.
- భారతదేశమంతా లక్షలాది పొగద్రాగు జనులకు అతి ప్రియమైనది.
- ఆత్యధికంగా అమ్మబడే బ్రాండ్లలో అది అగ్రశ్రేణికి చెందినది.
- అతి సుందరమైన ప్యాకెట్టు! భారతదేశంలో మొట్టమొదట వెలువడిన "పౌచ్" ప్యాకింగ్.

పనామా సిగరెట్లు

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

1968 అక్టోబర్ 26 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక శుద్ధ పంచమి
పంచమి సా॥ 11.29 మూల: సా॥ 5.53
వర్జ్యం: సా॥ 4.29 నుంచి 5 53 వరకు
రా॥ 2.50 .. 4.20 వరకు

1968 అక్టోబర్ 27 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక శుద్ధ షష్ఠి
షష్ఠి: ఉ॥ 8.09 పూర్వాషాఢ: రా॥ 4.15
వర్జ్యం రా॥ 11.52 నుంచి 1.24 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండియా పరాజయం

ఒలింపిక్ ఆటల పోటీలలో సాటిదేశాల సరసన సగర్వంగా తలఎత్తుకు నిలబడడానికి ఇండియాకున్న ఒకే ఒక్క అవకాశం హాకీలో గెలుపు ఆ ఏకైక కావకాశాన్ని ఇండియా మొన్న గురువారంనాడు కోల్పోయింది భారతీయులకు ఇది ఎంతైనా విచార కారణంకాగల సంఘటన.

ఒలింపిక్స్‌లో హాకీ పోటీలను మొదటగా ప్రవేశ పెట్టింది. 1928 వ సంవత్సరంలో నాటి నుంచి నేటి వరకు హాకీలో ఇండియా తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నది ఒకే ఒక్కసారి — 1960లో రోమ్ ఒలింపిక్స్‌లో మాత్రం—ఇండియా నుంచి పాకిస్తాన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నది తిరిగి 1964 లో టోక్యో పోటీలలో స్వర్ణ పతకం ఇండియాకే లభ్యమైంది ఈసారి అది ఆస్ట్రేలియా చేతిలో సెమిఫైనల్స్‌లో ఓడిపోవడంతో స్వర్ణ, రజత పతకాలు రెంటిని కోల్పోయింది. శనివారం నాడు జరిగే పోటీలో అది పశ్చిమ జర్మనీతో ఆడే ఆటలో గెలిచి కాంస్య పతకమైనా గెలుచుకోగలదో లేదో చూడాలి.

ప్రపంచ క్రీడా రంగ పరిశీలకులు, ముఖ్యంగా పాశ్చాత్యులు, చెబుతున్నదాన్ని బట్టి, హాకీలో ఇండియా మొదటి నుంచి ప్రథమ స్థానంలో వుండడానికి-ఆ క్రీడను భారతీయేతరు లెవరూ అంత శ్రద్ధగా అభ్యసించకపోవడమే కారణం ఇందులో ఇండియాపట్ల కొంత అసూయ కూడా మిళితమై వుండవచ్చు కనుక, ఈ వాదాన్ని మనం పూర్తిగా నమ్మనక్కర లేదు కాని, ఒకటిమాత్రం నిజమేనని చెప్పవచ్చు హాకీపట భారతేతర దేశాలలో ఆసక్తి, అభిరుచి, శ్రద్ధ పెరుగుతున్నవి. శాస్త్రీయమైన, ఆధునికమైన పద్ధతులలో వాడ హాకీ ప్రావీణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. ఈ విషయం మొన్నటి హాకీ పోటీలలో ఇంచుమించుగా ప్రతి దశలోను ఇండియా ఎంత కష్టపడితే గెలుపు లభ్యమైందో, ఎన్ని గండాలు దాటితే సెమిఫైనల్స్‌కు రాగలిగిందో చూస్తే తెలుస్తుంది. ఆదిలోనే హంస పాదు అన్నట్టు "పూల్—ఎ"లో మొదటి మ్యాచ్‌లోనే న్యూజీలాండ్ చేతిలో ఇండియా ఓడిపోయింది. ఇండియా గెలుపుపట్ల అప్పుడే సందేహం బయలుదేరింది చివరకు ఆ సందేహమే నిజమైంది.

అందుచేత, కొందరు భావిస్తున్నట్టు, హాకీలో భారతీయ క్రీడాకారుల స్థాయి తగ్గిపోవడంకాక, అన్యదేశాల స్థాయి గణనీయంగా పెరిగినమాట నిజమే కావచ్చు. ముఖ్యంగా యూరోపియన్ జాతీయులు భారతీయుల కంటె భిన్నమైన టెక్నిక్‌లో తమ క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారట. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లుఈ నూత్న విధానాన్నే అనుసరిస్తున్నాయట. ఈ రెండు ఇరుగు పొరుగు దేశాల చేతిలోనే చివరికి ఇండియా ఓడిపోవడం జరిగింది. చివరికి వాటిలోనే ఒకటి పాకిస్తాన్‌తో ఫైనల్స్‌లో పాల్గొనబోతున్నది.

క్రీడా రంగంలో — ముఖ్యంగా ఒలింపిక్స్ రంగంలో — గెలుపు ప్రధానం కాదు ఈ ప్రపంచ క్రీడలలో పాల్గొనడమే ఒక విశేషానుభవం ఆటలలో గెలుపోటములు ఎవరికి శాశ్వతం కావు. తాటిచెట్టు ఎక్కేవాడిని తలదన్నేవాడుంటాడు. అందుకే మొన్నటి పరాజయానికి మనం కించపడ నక్కరలేదు కాని, వరసగా విజయాలవల్ల మన క్రీడాకారులలో అనవసరమైన ధీమా, ఔదాసీన్యం ఏదైనా ప్రవేశించి వుంటే, దాన్ని ఇకనైనా తొలగించుకొనడం, విమర్శన పద్ధతులలో హాకీ పాటవాన్ని పెంచుకొనడం అవసరం, మొన్నటి అనుభవం నుంచి మనవారు ఈ గుణపాఠాన్ని నేర్చుకోవాలి.

"దినదినగండం...."

మధ్య ప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గం మరొక గండం గడిచి బయట పడింది, అయినా అది మరొక గండంలో పడబోదనే నమ్మకమేమిటి?

మొదట ఏ కొద్ది రోజులు సవ్యంగా వున్నదో గాని, మధ్యప్రదేశ్ దళ్ ప్రభుత్వం ఎప్పుడూ ఏదో సంక్షోభంలోనే వుంటున్నది, గత సంవత్సరపు ఎన్నికల తర్వాత వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన సంయుక్త విధాయక్ దళ్ లన్నిటికి వలెనే మధ్యప్రదేశ్ దళ్‌కు కూడా ఒక తీరు, తెన్ను లేదు. దానిలోని పార్టీలకు కాంగ్రెసు వ్యతిరేకతలో తప్ప మరి దేనిలోను దృక్పథ సామ్యంలేదు

ముఖ్యమంత్రి శ్రీ జి ఎన్. సింగ్‌కు, దళ్ నాయకులూ శ్రీమతి సింధియాకు అభిప్రాయ భేదాలున్న సంగతి బహిరంగ రహస్యమే. వీటి కారణంగా, శ్రీ సింగ్ కొన్నాళ్ళుగా తాను పదవి నుంచి వైదొలగ గలనని చెబుతూ వచ్చారు. తీరా, నిజంగానే ఆయన తప్పుకోవలసిన పరిస్థితి వచ్చేసరికి, తిరిగి పదవిని నిలబెట్టుకొనడానికి ఆయన తాపత్రయపడ నారంభించారు.

ఇప్పుడు ఢిల్లీలో ముఖ్యమంత్రి, రాజమాత, జనసంఘం, ఎస్. ఎస్. పి.ల జాతీయ నాయకుల మధ్య జరిగిన చర్చల ఫలితంగా మధ్యప్రదేశ్‌లో తలఎత్తిన కొత్త సంక్షోభం పరిష్కారమైనట్టు ఒక వార్త తెలుపుతున్నది. ఇదివరలో ఇట్టి సంక్షోభాలెన్నో రావడం, దళ్ ప్రభుత్వం వుంటుందా వూడుతుందా అని సందేహం కలిగించడం, చివరికి అంతా పరిష్కారమైనదనడం పెక్కుసార్లు జరిగింది. ఈసారికూడా అలాగే జరిగినా ఆశ్చర్యంలేదు. ఈ అనిశ్చిత పరిస్థితులవల్ల నష్టపడేది రాజకీయ పక్షాలుకాదు; మధ్యప్రదేశ్ ప్రజలు పరిపాలనలో, అధికారుల స్థాయిలోనేకాక, మంత్రుల స్థాయిలోకూడా అవినీతి ప్రబలమైనట్టు దళ్ పార్టీలవారే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. అవినీతి నిర్మూలనకు తగు చర్యలు గైకొనబోతున్నట్టు మొన్నటి ఢిల్లీ చర్చల ఫలితంగా దళ్ నాయకులు ప్రకటించినా, దాన్ని విశ్వసించడం కష్టం తమ ప్రభుత్వాన్ని మరి కొన్నాళ్ల కొనసాగేట్లు చేయడానికే వారు మొన్నటి చర్చలలో ఏదో రాజీకి వచ్చివుంటారని భావించక తప్పడంలేదు.

అనుచిత ప్రదర్శనలు

ఇటీవలి వరదలలో బెంగాల్‌లోని జల్పాయ్‌గురి పట్టణం విశేషంగా నష్టం పొందింది ఒక వార్త ప్రకారం ఏ కొద్దిగానో, గొప్పగానో ఆ పట్టణంలో వరదల బాధకు గురికాని పౌరుడే లేడు.

అందుచేత, జల్పాయ్‌గురి పౌరుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడం కష్టంకాదు బంధుమిత్రులను, కొంపా గోడులను సర్వస్వం కోల్పోయిన వారిలో ఎంత నిస్పృహ, దైన్యం గూడు కట్టుకుని వుంటాయో ఊహించుకోవచ్చు

అయినప్పటికి, వారి నిస్పృహ, దైన్యం ఆగ్రహావేశాలుగా అదుపు తప్పిపోవడం మాత్రం అర్థం చేసుకోదగిందికాదు, వారి దీనావస్థపట్ల మొత్తం దేశమే సానుభూతి చూపిస్తున్నది, చేతనైన మేరకు సహాయ, సహకారాలను అందజేస్తున్నది, ఇది అన్య ప్రాంతాలలోనివారి కనీసపు కర్తవ్యం కూడా

కాని, వరదలవంటి దైవిక సంఘటనలకు ఎవరు మాత్రం చేయగలిగినదేమున్నది? ఆ మధ్య రెండు వారాల క్రిందట ఉప ప్రధాని శ్రీ దేశాయి వరద బాధిత ప్రాంతాలలో పర్యటించడానికి వెళ్ళినప్పుడు జల్పాయిగురి ప్రజలు ఆయనకు వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు. మొన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వెళ్ళినప్పుడు ఆమెకు కూడా వారు వ్యతిరేక ప్రదర్శనలు మొదలైనవి జరిపారు, వరదల నష్టానికి ప్రధానిగాని, ఉప ప్రధానిగాని వ్యక్తిగతంగా బాధ్యులు కారు కదా? అయినప్పుడు వ్యతిరేక ప్రదర్శనలు చేయడంవల్ల ప్రయోజనం ఏమిటి?

వరద బాధితులకు సహాయ కార్యక్రమాలను నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలో కొంత నిజం వుండవచ్చు అట్టి లోటుపాట్లను స్వయంగా పరిశీలించి చక్కదిద్దడానికి, సహాయాన్ని మరింత కట్టుదిట్టంగా ఏర్పాటు చేయడానికే ప్రధాని ఆ ప్రాంతాలలో స్వయంగా పర్యటించారు కాని వూరికే చూచిపోవడానికి కాదు. కాగా, లోటుపాట్లను ప్రధాని దృష్టికి తీసుకురావడానికి యత్నించాలికాని, వాటినొక రాజకీయ సమస్యగా చేస్తున్నట్టు అనుమానం కలిగించే విధంగా వ్యతిరేక ప్రదర్శనలను జరపడం తగునా?

ఆచరణలో వెర్రితలలు వేస్తున్న సెక్యులరిజం

చెప్పింది చేయకపోవడం, చేసింది చెప్పకపోవడం రాజకీయవేత్తల లక్షణం. దీనికి 'డిప్లొమసీ' అని ఒక ముద్దుపేరు పెట్టారు. నమ్మిన సిద్ధాంతంకోసం ప్రచారణను కూడా (పాపులారిటీ) త్యాగం చేయడానికి సిద్ధపడడమే నిజమైన త్యాగంకాని, విరాళాలివ్వడం, జైళ్ళకువెళ్ళడం నిజమైన త్యాగం కాదని స్వర్గీయ ఎం. ఎన్. రాయ్ అన్నాడు. ఎంతమంది రాజకీయవేత్తలకు ఈ సాహసం వున్నది? అసలు ఎంతమంది రాజకీయ వేత్తలకు సిద్ధాంతాలు వున్నాయి?

'సెక్యులరిజం'అనే పదాన్ని మన రాజ్యాంగంలో పొందుపరచక పోయినా, మనది సెక్యులర్ స్టేట్‌గా పరిగణింపబడుతున్నది. సెక్యులర్ అనగా లౌకిక రాజ్యాంగమని అర్థం. మతప్రసక్తిలేని రాజ్యాంగం మనది. పాకిస్తాన్ ఏర్పడినప్పుడు ఇస్లాం మతం ప్రాతిపదికపై రాజ్యాంగాన్ని రూపొందించాలని ఆదుర్దా పడుతున్న రోజులలో, జవహర్‌లాల్‌నెహ్రూ ఈ సెక్యులర్ అనే పదాన్ని సృష్టించి, ప్రపంచానికి భారతదేశం మత ప్రసక్తిలేని రాజ్యాంగంగల దేశంగా చాటాడు.

నెహ్రూ బ్రతికి వున్నంతకాలం తన యావచ్ఛక్తిని సెక్యులరిజం సిద్ధాంతాల ప్రచారంకోసం ధారపోశారు. కాని, నేటి ఎరిస్థితులు గమనించేవారికి భారతదేశ భవిష్యత్తుపట్ల నిరాశ నిస్పృహ జనిస్తూ వుంటుంది. స్వాతంత్ర్యానికి పూర్వం దేశమున్న ఎరిస్థితికి, నేటి ఎరిస్థితులకు ఒకసారి పోల్చిచూస్తే, మనం ముందుకుపోతున్నామా లేక వెనక్కుపోతున్నామాఅనే సందేహం కలుగుతుంది. దేశంలో ఎరి క్రమంలోఅభివృద్ధి చెందుతున్నాయి. పిల్లాసజాత్రం పెంపొందుతున్నది. నాగరికత, సంస్కారం పెరుగుతున్నాయి. అయినా, మానవుడి మనస్తత్వంలో మార్పుఎలాంటి పురోభివృద్ధివున్నట్టు కనిపించదు, నాగరికత, సంస్కారం అనే పదాలకు అర్థం ఏమిటనే సందేహం ఇందువల్ల కలుగుతున్నది.

యూరప్ దేశాలు 18 వ శతాబ్దిలో ఏ స్థితిలో వున్నాయో నేడు మనదేశం అదే స్థితిలో వున్నది. మూఢనమ్మకాలు, కులమతతత్వం, పీరపూజ మానవుల మనస్తత్వాలపై రాజ్యం చేస్తున్నాయి. మనం భౌతికంగా 20 వ శతాబ్దంలో వున్నా, భావాలు మాత్రం 18 వ శతాబ్దం నాటివే. స్వాతంత్ర్యం రాకపూర్వంకన్నా, వచ్చిన తరువాత మత తత్వం, కులతత్వం మరింత విజృంభించాయి. స్వాతంత్ర్యోద్యమ దినాలలో మధ్య తరగతి విద్యావంతులు నేటి ఉద్యమాలకు నాయకత్వం వహించారు. స్వాతంత్ర్యానంతరం ఈ ఎరిస్థితి మారింది.

నేడు దేశంలో ఆర్థిక శక్తులు రాజ్యం చెలామణీఅవుతున్నవి, ఏ కులం అధికారంలో వుంటే, ఆ కులంవారు ఆర్థికంగా వుంజుకొంటున్నారు. స్వాతంత్ర్యానంతరం ఈ కులతత్వం బాగా పెరిగిపోయింది ఎన్నికలలో అభ్యర్థుల సెలక్షన్ యోగ్యతలపై ఆధారపడకుండా కులంపై ఆధారపడి జరుగుతున్నది. ఏ నియోజకవర్గంలో ఏ కులంవారు ఎక్కువగావుంటే, ఆ కులం అభ్యర్థిని సెలక్షన్ చేయడం ఆచారమైపోయింది. ఈ దౌర్జన్యం అన్ని పార్టీలలోను వున్నది.

మంత్రివర్గాలు ఏర్పాటు చేసేటప్పుడు కూడా కులాల ప్రాతిపదికపై ప్రాతినిధ్య మివ్వడమేగాని, యోగ్యతలు, సామర్థ్యం చూసికాదు. ఉద్యోగాలలో, లైసెన్సులు, పర్మిట్లలో, అభ్యర్థుల సెలక్షన్‌లో మంత్రి పదవులలో-అన్నిటిలోను కులం ప్రముఖ పాత్ర వహిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ వైద్య కళాశాలలో సీట్ల విషయంలో ఇటీవల జరిగిన సంఘటనలు కులం ఏ విధంగా రాజ్యంచేస్తున్నదో స్పష్టంచేస్తున్నాయి.

ఆకాశవాణి

ఆకాశవాణి కార్యక్రమాలు గమనిస్తే, సెక్యులరిజం ధోరణి మచ్చుకు కూడా కనిపించదు, ఏ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసినా, పూజ చేయించి, టెంకాయ కొట్టి ప్రారంభోత్సవం జరుపుతున్నారు. సెక్యులరిజం అంటే అన్ని మతాల పట్ల సహనభావం కాదు ఇదే సెక్యులరిజం అర్థమయితే. అక్బర్ సెక్యులర్ వాదేననాలి మత ప్రసక్తి లేని రాజ్యాంగానికి, అన్ని మతాలపట్ల సహన భావానికి వ్యత్యాస మున్నది. మతం ఉదయంలో ప్రభుత్వ లోక్యం లౌకిక రాజ్యాంగంలో వుండదు. ఆకాశవాణి కార్యక్రమాలు, మంత్రుల ప్రారంభోత్సవాలు దీనికి భిన్నంగా జరుగుతున్నాయి. మునీం మంత్రి ప్రారంభోత్సవం చేసే ప్రాజెక్టులకు కొబ్బరి దుపుతున్నారా?

రిపబ్లికన్ పార్టీలు

ఇదిలా వుండగా, దేశంలో జనసంఘం, హిందూ మహాసభ వంటి "రిపబ్లికన్‌పార్టీలు" విజృంభిస్తున్నాయి. హిందూ మతానికి ఏదో విపత్తు రాబోతున్నదనే ఊహలలో ఈ పార్టీలు జనాన్ని ఆకర్షించాలుగుతున్నాయి. మొన్న మొన్నటివరకు ఆంధ్రప్రదేశ్‌లో నామరూపాలు లేని జనసంఘం గత జనరల్ ఎన్నికలలో కాసనసభలో స్థానాలు సంపాదించ కలిగిందంటే, జనసంఘం బలం ఎంత పెరిగి వో గుర్తించవచ్చు.

జనసంఘం, హిందూ మహాసభ వంటి రిపబ్లికన్ పార్టీలు మత ఎజెండా. ఆర్య సమాజ్‌వంటి సంఘాల సహాయంతో దేశంలో ముందుకు చొచ్చుకొని పోతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో వీ నిబ్బందికి కమ్యూనిస్టులు, జన సంఘం చెరిసగం బలం కలిగివున్నాయి. విద్యార్థులను, యువకులను కూడా జనసంఘం ఆకర్షించ గలుగుతున్నది. మన సెక్యులరిజం యీవతా వివాదమేకాని, వాస్తవంకాదని ఎరిస్థితులు రుజువుచేస్తున్నాయి.

సోషలిజంలో ఎంతమందికి విశ్వాసమున్నదో సెక్యులరిజంలో కూడా అంతే మందికి విశ్వాసమున్నది ఓట్లు సంపాదించడానికి, బయటి ప్రపంచానికి చాటుకోడానికి ఈ రెండు వినాదాలు దక్కగా ఉపకరిస్తున్నాయి ఈ వ్యాధి అన్ని పార్టీలలోను కనిపిస్తున్నది. నేడు దేశంలోనికి 80 శాతం పార్టీలు కాంగ్రెస్ గోత్రానికి చెందినవే కాంగ్రెస్‌లో పదవులు అధికారంచేజిక్కక పోవడంవల్ల అసంతృప్తి చెందిన వారంతా రకరకాల పార్టీలు లేవదీశారు. అందువల్ల సహజంగా కాంగ్రెస్‌లోవున్న జబ్బులన్నీ మిగిలిన పార్టీలలో కూడా వున్నాయి.

రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలమూలంగా ప్రజలలో నైతిక విలువలపట్ల, ఆధ్యాత్మిక విలువల పట్ల పూర్తిగా గౌరవం సడలిపోయింది. రాజ్యాంగాన్ని రక్షించవలసిన నాయకులు రాజ్యాంగాన్ని గౌరవించాలని ప్రజలకు నీతిబోధలుచేస్తుంటే వినేవారికి అంతా అయోమయంగాను, హాస్యాస్పదంగాను కనిపిస్తుంది. ఎంతమంది అభ్యర్థులు డబ్బుపెట్టి ఓటు కొనకుండా ఎన్నికలలో పోటీచేస్తున్నారు? డబ్బుపెట్టి ఓట్లుకొనడమంటే రాజ్యాంగాన్ని రక్షించవలసికాక నేరం చేయడం కూడా. కుల తత్వాన్ని రేకెత్తించడం నేరం చేయడమే. కాని, కుల తత్వాన్ని రేకెత్తించకుండా ఎన్నికలలో గెలవడం అసంభవమైపోతున్నది అభ్యర్థుల సెలక్షన్ కులతత్వంతో ప్రారంభమవుతున్నది. ప్రచారం కులతత్వం ప్రాతిపదికపై జరుగుతున్నది. అంతే కాని, పార్టీ సిద్ధాంతాల ప్రచారం మచ్చుకు కూడా కనిపించదు.

ఇదంతా చూస్తుంటే, మన సెక్యులరిజం అదరణలో ఎక్కడవున్నదిరా అనే సందేహం కలుగుతున్నది. దేశం వెనక్కు పోతున్నదేకాని ముందుకు పోవడంలేదు.

ఈ ఎరిస్థితిని తొలగించి, సెక్యులరిజం అదరణలో సాగేట్లు చేయాలంటే, కొన్ని విప్లవాత్మక చర్యలు తీసికోవలసి వుంటుంది. ఉపన్యాసాలవల్ల సెక్యులరిజం భావాలు ప్రజలలో ప్రచారం కావు నాయకులలోనే సెక్యులరిజం సిద్ధాంతాల పట్ల విశ్వాసం లేనప్పుడు ప్రజలకు ఎలా కుదురుతుంది?

కుల మతతత్వం రూపుమాసి పోవాలంటే, దీనికి ఒకే ఒక మార్గం కనిపిస్తున్నది. అంతర్వర్ణ వివాహాలు తప్ప మరొక మార్గం కనిపించదు. మన దేశంలో ఎన్ని కులాలున్నవో ఎవరికీ సరిగా లెక్క తెలియదు. ఏ కులాలలో ఎన్ని తెగలున్నవో అంతులేదు. ఒక కులంవారిలోనే అనేకతెగలున్నందున, వివాహాలు రకరకాలుగా వున్నవి. హరిజనులపబడేవారిలో మాలలు, మాదిగలు వున్నారు. వారి మధ్య వివాహాలు లేవు పై కులాలలో ఒక కులం మరో కులం మధ్య వివాహాలు లేవు.

అట్టడుగున వున్న కులాలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఏర్పాటు చేసున్నారు. కాలేజీలలో సీట్ల రిజర్వేషన్లు వున్నాయి. వీరి పురోగతికి ఇలాంటి ప్రోత్సాహాలు యివ్వడం ఉచితమే అయినా ఉద్యోగాలలో రిజర్వేషన్లు, కాలేజీ సీట్లలో రిజర్వేషన్ల వల్ల పరిపాలనా వ్యవహారాలలో సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం వున్నది. అవినీతి పెరిగే అవకాశం వున్నది.

ఇంతకన్నా అంతర్వర్ణ వివాహాలకు ప్రోత్సాహ మివ్వడం ఉచితంగా వుంటుంది. అంతర్వర్ణ వివాహాలు భారీఎత్తున జరగనిదే కులమత సమస్య రూపుమాసిపోదు. అంతర్వర్ణ వివాహాలు చేసికొన్నవారికి ప్రభుత్వ స్థాయి నుంచి కూడా ప్రోత్సాహ మివ్వడం అవసరం. ఇలాంటి వారికి తగిన అర్హతలుంటే, ఉద్యోగాలలో ప్రాముఖ్యమివ్వడం కొంత ప్రోత్సాహం కల్పిస్తుంది.

ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు వచ్చి తగినవర్య తీసుకొంటే సెక్యులరిజం సిద్ధాంతానికి ప్రోత్సాహమిచ్చినట్టవుతుంది. మాటలకు, చేతలకు సమన్వయం కుదురుతుంది, దక్షిణంపుడు ఉపన్యాసాలు విరుపయోగం, నిరర్థకం.

ఈ పనులుచొకదాడు పాప్యులారిటీకోసం తాపత్రయపడెవాడు చేయలేడు. సమాజములో విప్లవం తేవాలనుకొనేవాడు సమాజం అభిప్రాయాలను ఎదుర్కొనడానికి సిద్ధపడాలి. జనసంఘం వంటి రివైవలిస్టుల దాడిని ఎదుర్కొనవలసి వస్తుంది భావ విప్లవం తేలేదనుకొన్నవారికి భావాలు వుండాలి. నేడు దేశంలో నాయకులున్నారు కాని, నాయకత్వంలేదు. గాంధీజీ తరువాత దేశానికి నాయకత్వం లోపించింది. నెహ్రూ అయినా నాయకుడనిపించుకొన్నాడే కాని, కొత్తసిద్ధాంతాలను ప్రబోధించి నాయకత్వం వహించలేకపోయారు. సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్యం అనే సిద్ధాంతాలు ప్రబోధించినా, రాజకీయ ఒత్తిళ్లు ప్రభావానికిలోనై, సిద్ధాంతంలో ఆయన రాజీపడ్డారు.

చొకదాడుపాప్యులారిటీకోసం తాపత్రయపడుచు డా, నమ్మిన సిద్ధాంతాలకోసం ప్రచారణపత్యాగంచేసే సాహసవంతుల నాయకత్వం నేడు అవసరం. విప్లవవాదులు, సంఘ సంస్కర్తలు సముద్రానికి ఎదురీదక తప్పదు. ప్రజల ఆగ్రహావేశాలకు గురికావడానికిస్థిపనినవారే నేటిసమాజాన్ని ఉద్ధరించగలుగుతారు. రెండవప్రపంచ యుద్ధకాలంలో ఎం. ఎన్. రాయ్ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రజల ఆగ్రహావేశాలను గుర్తించారు. ఆయన కేవలం నాయకుడు కాదు. ఒక కొత్త సిద్ధాంతానికి దేశాలు నాటి దేశానికి నూతన నాయకత్వాన్ని అందించిన మహోన్నత వ్యక్తి. అటువంటి నాయకత్వం నేడు దేశానికి అవసరం. లేకపోతే జనసంఘం వంటి రివైవలిస్టు పార్టీలకు ఉజ్వల భవిష్యత్తు వుండకపోవ్చు.

—"సాగర్"

విజయవాడ బేకన్ ఫ్యాక్టరీ బకాయిలు

పదిహేనురోజులలో అందజేయగలమని వ్యవసాయ శాఖ మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25 —బకాయి పడిన యావత్తు డబ్బును ఒక పక్షం రోజులలో పండు పెంపకందారులకు అందజేయబడునని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు ఇక్కడ రాష్ట్రస్థాయి పండు పెంపకందార్ల సంఘ ప్రతినిధివర్గ నాయకులకు హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ పండు పెంపకందార్ల సంఘం సభ్యులు నేడు ఇక్కడ కలుసుకొని విజయవాడలో పండు బేకన్ ఫ్యాక్టరీ గత ఆరు నెలలుగా పండు సరఫరాదారులకు ఒక లక్ష రూపాయలకంటే ఇవ్వవలసివున్నదని తెలియచేశారు.

ఫ్యాక్టరీ సకాలంలో డబ్బును అందచేయకపోవడంవల్ల ఉత్పత్తి దారులు అనేక ఇబ్బందులు గురికావలసి వస్తోందని తెలియచేశారు.

పండుల కొనుగోలుకు విధిని ఏర్పాటు చేయాలని, మేలి రకం పండుల ఉత్పత్తికి ప్రభుత్వం సౌకర్యాలు కలుగచేయాలని ప్రతినిధులు కోరింది.

50 లక్షల వ్యయంతో నిర్మించిన బేకన్ ఫ్యాక్టరీ 1961 జనవరినాటికి ఉత్పత్తిని ప్రారంభించనున్నది. రోజుకు వంద పండులు కావలసి వున్నది. ఉత్పత్తి కావలసిన సహాయ కార్యక్రమాలను చేపట్టాలని వారు కోరారు.

సంఘ కార్యదర్శి శ్రీ డి. శేషంరాజు ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. అయినప్పటికి శాసనసభ్యుల శ్రీ మారెవెంకటనారాయణ ఎర్రగుంట గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చేగొండి హరిరామజోగయ్య, శ్రీ సి.హెచ్. రామకృష్ణారావు వున్నారు.

బంగారాభాతంలో వాయుగుండం

కాకినాడ, విశాఖపట్నాల మధ్య తీరాన్ని తాకవచ్చునట

మద్రాసు అక్టోబర్ 25— బంగాళాఖాతం పశ్చిమ వాయుగుండం నేటి ఉదయం 8.30 గంటలకు బందరుకు రెండు వందల కిలోమీటర్ల అగ్నేయదిశగా కేంద్రీకృతమైవున్నది.

ఇది మరి తర్వాతమైన ఉత్తర తూర్పు దిశగా పయనించి ఈ రాత్రికి కాకినాడ, విశాఖపట్నం మధ్యతీరాన్ని తాకవచ్చు.

దాని ప్రభావంక్రింద రానున్న 48 గంటలలో కోస్తాజిల్లాలలో కొద్దిరోజుల భారీ వర్షం పడవచ్చు. తెలంగాణాలో కూడా భారీవర్షాలు పడేయోచనలు వున్నవి

రానున్న 36 గంటలలో కృష్ణా, తూర్పు, పశ్చిమగోదావరి విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలలోగంటకు వంద కిలోమీటర్లకు మించిన వేగంతో గాలులు వీయవచ్చు. ఈ తుపాను తీరాన్నిదాటే సమయంలో ఉభయగోదావరులు, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల సమీపతీరంలో పెద్ద అలలు వీచి ఎల్లప్రాంతాలు జలమయం కావచ్చు

వార్తలలోని వ్యక్తి

జాక్విలిన్ ఒనాసిస్

క్రీస్తుశకము ప్రెసిడెంట్ కెనెడీ సతీమణి జాక్విలిన్ పునర్వివాహం చేసుకుంటుందా? అన్న ప్రశ్నకు జవాబు ఈ నెలలోనే లభించినప్పటికి, ఈ ప్రశ్న 1965 నుంచి వినిపిస్తూనే వున్నది. ఆమె ఎవరితో కొంచెం చనువుగా తిరిగినా, ఆమె పునర్వివాహం గురించి రకరకాల ఊహాగానాలు జరుగుతూ వుండేవి.

అయితే, గ్రీక్ కోటీశ్వరుడు అరిస్టాటిల్ సోక్రటిస్ ఒనాసిస్‌తో మొన్నటి ఆమె వివాహం మాత్రం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఎందువల్ల నంటే, వీ రిద్దరి వివాహాన్ని గురించి ఎవ్వరు ఊహించలేదు. వీ రిద్దరి ఎరివయం ఆధ్యాత్మిక సంబంధమైనదేనని అనుకున్నారట. బహుశా ఈ 62 సంవత్సరాల పెండికొడుకు పేడలో ఇద్దరు ప్రవిడ్డ గ్రీక్ తత్వవేత్తల-అరిస్టాటిల్, సోక్రటీస్‌ల-పేర్లు వున్నందున పరిశీలకులు అలా భావించివుంటారు! ఆధ్యాత్మికతత్వం శృంగారంలోకి మారడానికి ఎంతకావాలి? మరి, "ఇనుప కడ్డుడార్ కట్టిన ముక్కిముచ్చుల్లో తామరసనేత్ర లింద్ల బందాలుకారెం" అని వూరికే అన్నారా?

శ్రీమతి జాక్విలిన్ వాటికన్‌లోని ప్రాంవిష్ రాయబారి ఆంటోనియో గారిగ్లియోనువివాహం చేసుకొనవచ్చునని 1966లో పశ్చిమ జర్మన్ వార్తా పత్రిక "బిల్డ్ జైటుంగ్" ప్రకటించింది. అప్పటికి గారిగ్లియో వయస్సు 60 సంవత్సరాలు అంటే ఇప్పుడు జాక్విలిన్ వివాహం చేసుకున్న ఒనాసిస్ వయస్సు ఆయన వయస్సు ఒకటే. తరువాత లార్డ్ హార్లేను చేసుకొనవచ్చునని వదంతులు బయలుదేరాయి.

జాక్విలిన్ చిత్రకారిణి జర్నలిస్టు, మేధావి, ఆతిథ్య మర్యాదలకు పేరెన్నికగన్నది అపురూప సౌందర్యవతి. 20సంవత్సరాల క్రితం ఆమె "ఆ సంవత్సరపు అందగత్తె"గా పేర్కొనబడింది.

శ్రీమతి జాక్విలిన్ తండ్రి జాన్ వి. బోవియర్. ఆమె న్యూయార్క్‌లోను, పారిస్‌లోను విద్యాభ్యాసంచేసింది. వ్యాసరచనకు ఆమె వివాహోత్సవమే ఒకప్రతికయిచ్చిన బహుమతిని పొందింది అమెరికాకు తిరిగి వచ్చిన తరువాత ఆమె ఒక వాషింగ్టన్ పత్రికకు ఫొటోగ్రాఫరుగా పనిచేసింది అప్పుడే ఆమె ఆ పత్రిక తరపున లండన్ వెళ్ళి, ఎలిజబెత్‌రాణి పట్టాభిషేకం మహోత్సవాన్ని రిపోర్టుచేసింది.

1953 లో కెనెడీకి ఆమెకు వివాహం జరిగింది. ప్రెసిడెంట్ సతీమణిగా ఆమె ప్రవర్తనాన్ని విశేషంగా ఆకర్షించింది. కృశ్చెవ్‌తో శిఖరాగ్ర సమావేశానికి ప్రెసిడెంట్ కెనెడీ యూరప్ వెళ్ళినప్పుడు పత్రికా విలేకరులు ప్రెసిడెంట్ కార్యకలాపాలు ఎట్లకంటె జాక్విలిన్ వల్లనే హెచ్చు ఆసక్తిని ప్రదర్శించారట. అందువలనే కాబోలు ప్రెసిడెంట్ కెనెడీ తాను కేవలం జాక్విలిన్ వెంట వచ్చినట్టు మాత్రమే పత్రికా విలేకరులకు పరిచయం చేసుకున్నారు.

కెనెడీ మరణానంతరం ఆమె తన ఇద్దరు పిల్లలను చూచుకుంటూ కాలంగడుపుతున్నది. శ్రీమతి జాక్విలిన్ వయస్సు 39 సంవత్సరాలని మొన్న ఆమె వివాహ సమయంలో ప్రకటించబడింది.

—టి.

శ్రీ వెంకటసుబ్బయ్య అమెరికా పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25— కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటసుబ్బయ్య రేపు అమెరికా వెడుతున్నారు. అక్కడ ప్రెసిడెంట్ ఎన్నికలు జరిగే తీరును ఆయన పరి

ఉత్తర బెంగాల్ వరద బాధితులకు కేంద్ర ప్రభుత్వం సహాయం

—ప్రధాని ఇందిరా గాంధి హామీ

డార్జిలింగ్, అక్టోబర్ 25—

ఇటీవల వరదలకు గురియైన ఉత్తర బెంగాల్ ప్రజలకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక చర్యలద్వారా భారత ప్రభుత్వం శాయశక్తులా సహాయపడగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

జల్పాయిగురి, కూచ్‌బీహార్, డార్జిలింగ్ జిల్లాలలో పర్యటించి వచ్చిన తర్వాత పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలవల్ల అత్రాంతాలలో అపారమైన నష్టం వాటిల్లినదని ఆమె అన్నారు.

ఉత్తర బెంగాల్ ప్రజలు పెక్కు కష్టాలకు గురియైనారనడంలో ఎట్టి సందేహం లేదని ఆమె చెప్పారు. అయితే వేదనాలు, తేయాకుతోటల కార్మికులు అమిత కష్టాలకు గురియైనారని ఆమె చెప్పారు.

ఉత్తరబెంగాల్‌లో ప్రజలకు అందజేయవలసిన సహాయ కార్యక్రమాలను గురించి ఇటీవల ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించామని ఆమె తెలియజేశారు.

వరదలకు గురియైనవారి పట్ల సానుభూతిని వ్యక్తంచేస్తూ వరదలనుంచి ప్రజలను కాపాడడంలో అపార ధైర్య సాహసాలను ప్రదర్శించినవారిని ఆమె ప్రశంసించారు.

ప్రభుత్వం వద్ద అపారమైన నిధులు లేకపోయినప్పటికీ, నిధులు కొరత కారణంగా సహాయం లభించకుండా వుండబోదని ఆమె చెప్పారు.

సహాయ కార్యక్రమాలలో రాజకీయాలకు అవకాశమివ్వకుండా అందరికీ తగిన సహాయం అందజేయాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

పాలపొడి బహూకరణ

సిలిగురి, అక్టోబర్ 25— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర్‌కు పెద్ద మొత్తంలో అత్యవసర వస్తువులను అందజేశారు.

వాటిలో 2100 ఉన్ని దుప్పట్లు, మూడు వేల మేరకు పిల్లల ఉన్ని దుస్తులు. ఉలెన్ స్వెటర్స్, పాలపొడి, పిల్లల ఆహారం, మందులు వున్నవి.

సిక్కిం, భూటాన్ వరద బాధితులపట్ల సానుభూతి

డార్జిలింగ్, అక్టోబర్ 25— సిక్కిం భూటాన్‌లలో వరదలకు గురియైన వారిపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సానుభూతి వ్యక్తం చేశారు.

ఆమె ఇక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ తగు వ్యవధి లేనందువల్ల తాను సిక్కిం, భూటాన్‌లను సందర్శించలేక పోతున్నానని అన్నారు.

సిక్కిం, భూటాన్‌లకు ఏ రూపంలో సహాయం అందజేస్తున్నారని ప్రశ్నించగా అది వారి అవసరాలపై ఆధారపడివుంటుందని ప్రధాని సమాధానం చెప్పారు. ఎట్టి సహాయం అవసరమైనా భారత ప్రభుత్వం అందజేయగలదని ప్రధాని హామీ ఇచ్చారు.

కూచ్‌బీహార్ జిల్లా మెక్లిగంజ్‌లో విమానాల ద్వారా ఆహారపదార్థాలను సరఫరాచేసే టప్పుడు ప్రమాదవశాత్తు మరణించినవారి పట్ల ప్రధాని తనసానుభూతివ్యక్తంచేశారు.

డార్జిలింగ్ సహాయ సంఘం సూచన

కొండ ప్రాంతాలలో కొండ చెరియలు విరగడంపై దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించడానికి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నెలకొల్పాలని కోరుతూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి డార్జిలింగ్ వరద బాధితుల సహాయ సంఘం ఒక మెమొరాండం సమర్పించింది.

ఆ ఉన్నత స్థాయి సంఘం సిఫారసులను హర్షిస్తూ అమలు పరచాలని కూడా వారు ఆ మెమొరాండంలో కోరారు.

ప్రదర్శకులు రాళ్ళు రువ్వగా 34 మందికి గాయాలు

జల్పాయిగురిలో నిన్న మూడు వందల మంది ప్రదర్శనలు జరిపి రాళ్ళుదువ్వగా 21 మంది పోలీసులతోసహా 34 మంది గాయపడినారు. ఒక పోలీసు కానిస్టేబుల్ పరిస్థితి ఆందోళనకరంగా వున్నది.

ప్రధాని సెక్రటేరియట్ ఉద్యోగి ఒకరు ఆ తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ అసంఖ్యాకమైన ప్రజలు ప్రధానితో వ్యక్తిగతంగా మాట్లాడాలని కోరారని, ఇది సాధ్యపడనందువల్ల ప్రధాని తాను బస చేసిన బంగళాముందుకు వెళ్ళి అక్కడ గుమికూడిన ప్రజల నుద్దేశించి క్లుప్తంగా ప్రసంగించారని తెలియజేశారు.

పోలీసు లాఠీ ఛార్జి: బంగ్లా కాంగ్రెసు ఖండన

జల్పాయిగురిలో నిన్న ప్రదర్శకులపై పోలీసులు లాఠీ ఛార్జిని బంగ్లా కాంగ్రెసు ఖండించింది.

బంగ్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ సుకుమార్‌రాయ్ ఒక ప్రకటనచేస్తూ ధర్మవీర్ నాయకత్వాన గల ప్రభుత్వం వరద బాధితులకు సహాయం చేయడంలో గల లోపాలను కప్పిపుచ్చుకొనడానికి ప్రశాంతంగా ప్రదర్శనలు చేస్తున్న ప్రదర్శకులపై లాఠీఛార్జీ జరిపారని ఆరోపించారు.

ఈ లాఠీఛార్జీని ఖండించడానికి మాటలు చాలవని ఆయన అన్నారు.

జల్పాయిగురిలో నిన్న జరిగిన లాఠీఛార్జీని పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఒక తీర్మానం చేసింది.

ఉద్యోగుల సత్యాగ్రహం

విజయవాడలో రెండవ రోజు నిరాహారదీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 25—నేటి ఉదయమునుంచి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు 13 మంది ఇక్కడ బందరురోడ్డులో కెనాల్ గెస్టు హౌస్ ప్రక్కన సామూహిక నిరాహార దీక్షను తమ కోర్కెల సాధన కోసం ప్రారంభించారు.

నిన్నటి రోజున నిరాహారదీక్షను కొనసాగించినవారు నేటి ఉదయం నిమ్మ నీరు తీసుకొని దీక్షను విరమించారు.

కాకినాడ

కాకినాడ, అక్టోబరు 25—రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నేటి నుంచి ఇక్కడ సామూహిక నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు.

స్థానిక జనరల్ ఆసుపత్రి హౌస్‌సర్జన్లు గత 19 వ తేదీ నుంచి ఇక్కడ సమ్మె చేస్తున్నారు.

ఆఫీసు గుమస్తా లిద్దరు హౌస్‌సర్జన్లతో దుర్భాషలాడినట్లు, అరనిపై తగువర్గాలు గైకొనాలని కోరుతూ సమ్మెను ప్రారంభించినట్లు తెలియవచ్చింది.

బందరులో నిరశన దీక్ష

బందరు, అక్టోబరు 25— తూర్పు కృష్ణా ఎన్. జి. జి. ఓ. సంఘం ఆధ్వర్యాన నిన్న ఉదయం కలెక్టరు కార్యాలయం గేటువద్ద నిరశనదీక్షను ప్రారంభించారు. క్యారదర్శి శ్రీ వి. వి. ఎస్. సోమయాజులు అధ్యక్షుల కింద మొదటి దశలో శ్రీయుతులు పి. కృష్ణమూర్తి, కె వి. ఎస్. ప్రకాశరావు, కె. నరసింహారావు, ఏహెచ్, ఉదయభాస్కరరావు వై. పాంశివరావు, డి. సత్యనారాయణసింగ్, ఎన్. రామకృష్ణారావు, డి, రామచంద్రరావు, డి. సీహెచ్. కె. శాస్త్రి వున్నారు.

నెల్లూరులో ఎన్. జి. ఓ. ల నిరాహారదీక్ష

నెల్లూరు, అక్టోబరు 25—జిల్లా ఎన్. జి. ఓ. సంఘం ఆధ్వర్యాన నిన్న ఉదయం ఎనిమిది గంటలకు కలెక్టరు కార్యాలయం ముందు రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ప్రకాశరావు నాయకత్వాన ఎం. ఎల్. సి. శ్రీ శింగరాజు రామకృష్ణయ్య, 13 మంది కార్యవర్గం సభ్యులు మొదటి జట్టుగా నిరాహారదీక్ష ప్రారంభించారు.



హైదరాబాద్‌లో ఆజాద్ హింద్ ప్రభుత్వం రజతోత్సవాల సందర్భంలో బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

శాంతి ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

ఇండియా గణనీయమైన పురోభివృద్ధి సాధించినట్టు డాక్టర్ సెత్నా ప్రకటన

హైదరాబాద్‌లో ఐసొటోప్ కేంద్రానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 25—

ఇండియాలో అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడంలో పదేళ్ళుగా జరిపిన కృషి గణనీయమైనదని భాభా అణుశక్తి పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ హెచ్. ఎన్. సెత్నా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

అణువిద్యుదుత్పత్తి కార్యక్రమం ఇప్పటికే ఉన్నత స్థాయిని చేరినదని, మూడు భారీ అణువిద్యుత్కేంద్రాలు నిర్మాణ దశలో కలవని ఆయన చెప్పారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో విశేషమైన పురోభివృద్ధిని సాధించామని, తత్ఫలితంగా అణు విద్యుత్కేంద్రాలను స్వశక్తితో నెలకొల్పుకొనగల్గుతున్నామని, మద్రాసు సమీపాన కల్పక్కం వద్ద మూడవ అణువిద్యుత్కేంద్రం నమూనాను భారత నిపుణులు రూపొందించి, దాని నిర్మాణాన్ని కూడా నిర్వహిస్తున్నారని డాక్టర్ సెత్నా తెలియజేశారు.

హైదరాబాద్ సైన్స్ సొసైటీలో ఐసోటోప్ కేంద్రానికి డాక్టర్ సెత్నా ప్రారంభోత్సవంచేశారు. ఐసోటోపుల వినియోగంలో మొదటి క్రెయినింగ్ కోర్సు నేడు సొసైటీలో ప్రారంభమౌతుంది. దాన్ని భాభా అణుశక్తి పరిశోధన కేంద్రం నిర్వహిస్తుంది నడుపుతారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

జాతీయ స్థాయిని పంటల అభివృద్ధికి ఐసోటోపులను వినియోగించడంపట్ల శ్రద్ధ వహిస్తున్నట్టు డాక్టర్ సెత్నా వెల్లడించారు.

శాస్త్రవేత్తలు ఐసోటోపులను వినియోగించడం ద్వారా మేలిరకం వరి, వేరుసెనగ విత్తనాలను ఇదివరకే రూపొందించినట్టు ఆయన తెలిపారు.

విదేశ సహకారంతో నిర్మితమౌతున్న కాకాపూర్, రాజస్థాన్ అణువిద్యుత్కేంద్రాలు పూర్తి కావస్తున్నవని ఆయన చెప్పారు.

శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞాన రంగాలలో పురోభివృద్ధికి రేడియో ఐసోటోపులు విశేషంగా తోడ్పడగలవని, మానవుని బాధా విముక్తికి సాధనలో వాటిపాత్ర అమ్యూల్యమైనదని డాక్టర్ సెత్నా వివరించారు.

దేశంలో శాస్త్రీయమూలధనం చాల కొరతగా వున్నదని, దాన్ని అతిహీన స్థితినుంచి అభివృద్ధి పరచుకొనవలసి వున్నదని, ప్రభుత్వేతర సంస్థలలో దాని తక్కువభాగం మాత్రమే శాస్త్రీయ అధ్యయనాన్ని, పరిశోధనను పెంపొందించడంలో నిమగ్నమై వున్నవని ఆయన తెలిపారు.

ఇక్కడ ఏర్పాటుచేసిన ఐసోటోపుల క్రెయినింగ్ కోర్సులో శాస్త్రజ్ఞులు, డాక్టర్లు, ఇంజనీర్లు శిక్షణ పొందుతారు.

శాస్త్రీయ పరిశోధనకు రాష్ట్రప్రభుత్వం పూర్తి ప్రోత్సాహమివ్వగలదని ముఖ్యమంత్రి హామీనిచ్చారు.

ఫరక్కా బరాజ్ సమస్యపై పాక్ సమాధానంపట్ల ఇండియా హర్షం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

ఫరక్కా బరాజ్ సమస్యపై కార్యదర్శుల స్థాయిలో చర్చలు జరపాలన్న ఇండియా ప్రతిపాదనను పాకిస్తాన్ ఆమోదించడంపట్ల ఇక్కడ అధికారవర్గాలవారు హర్షం వెలిబుచ్చారు.

అయితే పాకిస్తాన్ ప్రకటన పాక్షికమైనది మాత్రమేనని వీరు వ్యాఖ్యానించారు.

కార్యదర్శుల స్థాయిలో చర్చలు జరగాలని ఇండియా సూచిస్తూ, సాంకేతిక అంశాల పరిశీలనకు తూర్పు పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాజెక్టులను సందర్శించడానికి తమ ఇంజనీర్లకు అవకాశ మివ్వవలసిందిగా ఇండియా తిరిగి విజ్ఞప్తిచేసింది.

గత వారాంతంలో పాకిస్తాన్ భారత విదేశాంగ శాఖకు అందజేసిన లేఖలో ఈవిషయాన్ని గురించి ప్రస్తావించలేదు. పాకిస్తాన్ నిపుణులు కొద్ది మాసాల క్రితం ఫరక్కా బరాజ్ సందర్శించారు. అందుకు ప్రతిగా తమ ఇంజనీర్లు తూర్పుపాకిస్తాన్ సందర్శించడానికి అనుమతించవలసిందిగా ఇండియా కోరింది.

కార్యదర్శుల స్థాయి సమావేశం స్థలం, తేదీల విషయంలో సంప్రతింపులు జరపడానికిముందు భారత నిపుణులు పాకిస్తాన్ ప్రాజెక్టుల సందర్శన విషయమై కరాచీ నుంచి సమాధానంకోసం నిరీక్షిస్తుంది.

కార్యదర్శుల సమావేశం న్యూఢిల్లీలో జరగాలని ఇండియా సూచించగా ఇస్లామాబాద్‌లో జరగాలనిపాకిస్తాన్ ప్రతిపాదించింది.

సాంకేతికపరమైన చర్చలు కొనసాగించడం అవసరమని ఇక్కడి అధికారవర్గాలవారు భావిస్తున్నారు

గంగానది జలాల పంపిణీపై మంత్రుల స్థాయిలో రాజకీయ చర్చలు జరగాలన్న విధానాన్ని రావల్పిండి విడనాడింది.

గంగానదిలో 40 వేల క్యూసెక్కుల నీరు తమకు రావాలన్న పాకిస్తాన్ వాదనవల్ల సాంకేతిక సమాచారంపై ఒక ఒప్పందం కుదరలేదు.

అమెరికా నిపుణులతో డాక్టర్ కె. ఎల్. రావు చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25— కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఈ వారం ప్రారంభంలో అమెరికా వరద నిరోధక నిపుణులను కలుసుకొని వాషింగ్టన్‌లో చర్చలు జరిపారు.

డాక్టర్ రావు అమెరికాలో రెండు వారాల పాటు పర్యటించడానికి వాషింగ్టన్ వెళ్ళారు.

అపోలో—7 యాత్రలో తుది ఘట్టం

వాల్లోప్, అక్టోబరు 25— వదకొండు రోజులపాటు భూప్రదక్షిణం చేసి కోట్లాది ప్రజలకు ప్రీతిపాత్రమైన అపోలో—7 రోదసి నౌక నిన్న ప్రశాంతంగా తీరానికి చేరింది. అది చరిత్రాత్మకమైన తన యాత్రలో తుది ఘట్టాన్ని నిర్వహించడానికి ఒక ట్రక్కుమీద నిరాడంబరంగా ప్రతిష్ఠితమైనది.

ఈ రోదసి నౌక ట్రక్కుద్వారా విమాన నౌకయానికి చేరుతుంది. అక్కడినుంచి అది కాలిఫోర్నియాలోని లాంగ్‌బీచ్‌కు వెడుతుంది. అక్కడ దానిపై వార్ అమెరికన్ రాక్‌వెల్‌కంపెనీవారు సమగ్రమైన పరిశోధనలు జరుపుతారు.

చెరకు ధర సమస్యపై హైదరాబాద్‌లో త్రైపాక్షిక చర్చల వైఫల్యం

విజయవాడ, అక్టోబరు 25—

నవంబర్‌లో ప్రారంభం కానున్న పంచదార సీజన్‌లో చెరకు పంటకు చెల్లించవలసిన ధరల నిర్ణయం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో చెరకు ఉత్పత్తిదారులు, మిల్లు యజమానుల ప్రతినిధులు జరిపిన చర్చలు విఫలమైనట్టు తెలుస్తున్నది.

అక్టోబర్ 23 వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన త్రైపాక్షిక సమావేశంలో పాల్గొన్న తర్వాత నేడు ఇక్కడికి తిరిగి వచ్చిన చెరకు ఉత్పత్తిదారుల ప్రతినిధి ఒకరు పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, మిల్లు యజమానులు టన్నుకు 80 రూపాయలను, రెండు వందల రూపాయలకు మించి జరిగిన పంచదార అమ్మకాలపై ప్రతి పది రూపాయలకు ఒకటిన్నర రూపాయల చొప్పున చెల్లించడానికి వాగ్దానం చేశారని, తాము టన్నుకు 125 రూపాయల చొప్పున చెల్లించాలని కోరుతున్న ధరకు యజమానులు ప్రకటించిన దానికి మధ్య చాల తేడా కనిపిస్తున్నదని తెలిపారు.

న్యూఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి హైదరాబాద్ తిరిగిరాగానే చెరకుధరల సమస్యపై తన నిర్ణయాన్ని ప్రకటించగలరని ఆయన చెప్పారు.

తాము కోరినట్టు చెరకుపంటకు ధర నిర్ణయం అయ్యేవరకు పంచదార ఫ్యాక్టరీలకు చెరకు సప్లయి చేయరాదని చెరకు ఉత్పత్తిదారులకు రాష్ట్రసంఘం విజ్ఞప్తి చేసింది.

బెల్గాంలో గాంధీ స్తూపం

నవంబర్ ఏడవ తేదీన శ్రీ మురార్జీచే ఆవిష్కరణ

బెంగుళూర్, అక్టోబర్ 25—

బెల్గాంలో నిర్మించిన 52 అడుగుల గాంధీ స్తూపానికి నవంబర్ ఏడవ తేదీన ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ ప్రారంభోత్సవం చేస్తారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప సభకు అధ్యక్షత వహిస్తారు.

1924 డిసెంబర్‌లో అక్కడ జరిగిన భారత జాతీయ కాంగ్రెసు మహాసభకు గాంధీజీ అధ్యక్షతవహించారు. ఈ చరిత్రాత్మకమైన సంఘటనను చిరస్మరణీయం చేయడానికి మైసూరు ప్రభుత్వం, బెల్గాం మునిసిపల్ కార్పొరేషన్‌ల సహకారంతో ఈ స్తూపాన్ని గాంధి స్మారక నిధివారు నెలకొల్పారు.

1920 నుంచి గాంధీజీ కాంగ్రెసుసంస్థకు ఏకైక మార్గదర్శకుడుగా, సిద్ధాంతకర్తగా, స్నేహితుడుగా వున్నప్పటికి ఆయన అధ్యక్షతన జరిగిన కాంగ్రెసు మహాసభ ఇదొక్కటేనని గాంధీస్మారకనిధి అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

అసమానతల తొలగింపు సమస్య

రాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 25— ఆర్థికాభివృద్ధి జరిగినంత మాత్రానే సమాజంలోని సాంఘిక అసమానతలు తొలగిపోవనీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

గాంధీ శతజయంతి ఉత్సవాల కమిటీ ఏర్పాటుచేసిన రెండు రోజుల గోష్ఠి ముగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

సాంఘిక అసమానతలను తొలగించే బాధ్యత మొత్తం సమాజం తీసుకోవాలని ఆయన చెప్పారు.

గాంధీజీ సిద్ధాంతాన్ని గురించి అన్ని తరగతుల ప్రజలు తీవ్రంగా చర్చించాలని ఆయన కోరారు.

హానోయ్‌పై విమాన దాడుల విరమణ

జాన్సన్ నిజంగా కోరినపక్షంలో సాధ్యమేనని శ్వాన్‌ట్వో స్పష్టీకరణ

పారిస్, అక్టోబర్ 25—

ఉత్తర వియత్నాంపై విమానదాడులను నిర్నిబంధంగా విరమించడానికి అమెరికాకు అపారమైన అవకాశాలు కలవని పారిస్ శాంతి చర్చలలో పాల్గొంటున్న హానోయ్ ప్రతినిధివర్గం నాయకుడు శ్వాన్‌ట్వో నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రెసిడెంట్ జాన్సన్ ఉత్తర వియత్నాంపై విమాన దాడులను విరమించాలని నిజంగా కోరిన పక్షంలో అందుకు పెక్కు అవకాశాలు వున్నట్టు ఆయనకు తెలుసునని శ్వాన్‌ట్వో అన్నారు.

దక్షిణ వియత్నాం విమోచన సంఘటన ప్రతినిధి ఫామ్‌వాన్‌దా గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ఎత్రికలవారి ప్రశ్నలకు శ్వాన్‌ట్వో సమాధానంగా ఆయన పై విధంగా చెప్పారు.

పారిస్ శాంతి చర్చలలో ప్రతిష్టంభనను తొలగించడానికి ఉత్తర వియత్నాంకు అమెరికా కొన్ని ప్రతిపాదనలు చేసినట్టు గత రెండు వారాలుగా వ్యాపించిన వదంతులను గురించి ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పలేదు.

అమెరికన్‌లు వియత్నాంలో శాంతిని కోరినపక్షంలో ఉత్తరవియత్నాంపై విమాన దాడులను వారు నిర్నిబంధంగా నిలిపివేయాలని శ్వాన్‌ట్వో స్పష్టం చేశారు.

పారిస్ శాంతి చర్చలలో ప్రతిష్టంభన తొలగలేదని జాన్సన్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ అమెరికా బాంబులు వేసినంత కాలం శాంతిచర్చలలో ప్రతిష్టంభన తొలగబోదని ఆయన చెప్పారు.

ఈ నాటికి కూడా ఉత్తర వియత్నాంపై అమెరికా పెద్దఎత్తున విమానదాడులను కొనసాగిస్తున్నదని ఆయన చెప్పారు.

హానోయ్‌పై సైగాన్ ఫిర్యాదు

సైగాన్, అక్టోబర్ 25 — దక్షిణ వియత్నాంలో పోరాటానికి ఉత్తరవియత్నాం తమ భూభాగాన్ని వినియోగించుకొంటున్నట్టు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి దక్షిణ వియత్నాం ఫిర్యాదు చేసింది.

కమ్యూనిస్టుల దౌర్జన్య దర్యలకు గత మాస లో ఏ పిన ఒరిసరలోపాటు ఈ విరసిన లేఖనుకూడా పంపారు.

వాషింగ్టన్ సూచనకు హానోయ్ తిరస్కృతి

ఉత్తరవియత్నాంపై విమాన దాడుల విరమణను అనుగుణంగా తగు చర్యలు తీసుకొనవలసిందిగా అమెరికా చేసిన సూచనను హానోయ్ త్రోసిపుచ్చినట్టు తెలుస్తున్నది.

సైగాన్‌చే త్వరలో 140 మంది యుద్ధఖైదీల విడుదల

దక్షిణ వియత్నాం త్వరలో 140 మంది యుద్ధఖైదీలను విడుదల చేయనున్నది. ఈ వారంలో అమెరికాకు గత సంవత్సరంలో ఎన్నడూ సంభవించనంత తక్కువ నష్టాలు సంభవించినట్టు అమెరికన్ సైనికులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వియత్నాంలో గత వారంలో వంద మంది అమెరికన్‌లు, 132 మంది దక్షిణ వియత్నాం సైనికులు మరణించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అదే కాలంలో ఉత్తర వియత్నాం సైనికులు 1243 మంది మరణించినట్టు ఆ ప్రకటనలో వెల్లడించారు.

మరి నాల్గు అమెరికన్ విమానాల కూల్చివేత

హాంకాంగ్, అక్టోబర్ 25— గత మంగళ, బుధవారాలలో ఉత్తర వియత్నాం మరి నాల్గు అమెరికన్ విమానాలను కూల్చివేసినట్టు హానోయ్ రేడియో పేర్కొన్నది.

గత మంగళవారంనాడు టయి జిల్లాలో రెండు ఎఫ్-4 విమానాలను, బుధవారంనాడు మరి రెండు విమానాలను కూల్చివేసినట్టు హానోయ్ రేడియో వెల్లడించింది.

జెరూసలెంలో ఇజ్రాయెల్ సైనికుల గస్తీ

జెరూసలెం, అక్టోబరు 25— జెరూసలెం అరబ్‌లు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపాలని నిర్ణయించడంలో ఇజ్రాయెల్ అక్రమిత జెరూసలెంలో ఇజ్రాయెల్ పారామ్యూట్ దళాలవారు, భద్రతాదళాలవారు గస్తీ తిరుగుతున్నారు.

జెరూసలెంలో నిన్న ఉదయం కొంతమంది యువకులను అరెస్టు చేశారు.

ఇజ్రాయెల్‌లో రెండు పార్టీల విలీనం

ఇజ్రాయెల్‌లో ప్రధాని లెవిఎష్కోవ్ లేబర్ పార్టీ, అతివాదపక్షం రుపక్ పార్టీలు ఒక పార్లమెంటరీ గ్రూపుగా వ్యవహరించాలని నిర్ణయించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

దీనితో 120 మంది సభ్యులుగల సభలో ఈ కొత్త పార్లమెంటరీ గ్రూపు బలం 67 వరకు వుంటుంది.

రెండుపక్షాలు కలవాలని గతరాత్రి లేబర్ పార్టీ కేంద్రసంఘం నిర్ణయించింది.

కేరళ వైఖరిపట్ల జనసంఘం నిరసన

అక్కడ రాజకీయ పరిస్థితి పరిశీలనకు ముగ్గురు సభ్యులను పంపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

కేరళలో రాజకీయ పరిస్థితిని పరిశీలించడానికి ముగ్గురు సభ్యుల బృందాన్ని పంపాలని భారతీయ జనసంఘం నిన్న నిర్ణయించింది.

ఈ బృందంలో జనసంఘం కార్యదర్శులు శ్రీ జగన్నాథరావు జోషి, శ్రీ పరమేశ్వరన్, పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎన్. కె. షెట్వాల్కర్‌లు వుంటారు.

అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన కేంద్ర వ్యతిరేక ఆందోళన దృష్ట్యా పరిస్థితిని పరిశీలించడానికి ఈ బృందాన్ని పంపుతున్నారు.

శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర పార్టుమెంటరీ బోర్డు ఈ మేరకు నిర్ణయం గైకొన్నది.

కేంద్రం ఆదేశాలను కేరళ ప్రభుత్వం ఉల్లంఘించడాన్ని పార్లమెంటరీ బోర్డు విమర్శించింది.

మార్క్సిస్టులు ఇటీవల తలపెట్టిన "కేరళ బంద్"లో ఆ ప్రభుత్వంలోని పార్టీలు పాల్గొనక పోవడం కంటే, వారి పై ఆరోపిణ చేయడానికి వేరే విధమైన వుండబోదని ఆయన అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాల విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రీత్యా సక్రమంగాను, రాజకీయ దూరదృష్టితోను వ్యవహరించాలని భారతీయ జనసంఘం కోరింది.

గత జనరల్ ఎన్నికలలో దేశంలో పెక్కు పార్టీలు అధికారంలోకి వచ్చిన దృష్ట్యా ఇది మరింత అవసరమని ఆ బోర్డు అభిప్రాయపడింది.

కేరళ సమస్యతోపాటు పంజాబ్‌లో రెండు అకాలీ దళాలు సమైక్యం కావడం వల్ల ఏర్పడిన పరిస్థితి గురించి కూడా పార్లమెంటరీ బోర్డు చర్చించింది.

పంజాబ్ పార్టీ నాయకులు హాజరు కానందువల్ల ఈ విషయమై ఎట్టి నిర్ణయం గైకొనలేదు.

రొడీషియా స్వాతంత్ర్య సమస్య

బ్రిటన్‌కు పెక్కు సమితి రాజ్యాల విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబర్ 25— వయోజన ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు జరిగి రొడీషియాలో మెజారిటీ పాలన ఏర్పడేవరకు ఆ దేశానికి స్వాతంత్ర్య మివ్వరాదని బ్రిటన్‌ను కోరుతూ పెక్కురాజ్యాలు నిన్న ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినవి.

జనరల్ అసెంబ్లీకిచెందిన 125 రాజ్యాల ధర్మకర్తృత్వ సంఘంలో ఆ దేశాలు ఈ మేరకు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినవి.

రొడీషియాలో ఇయాన్ స్మిత్ ప్రభుత్వాన్ని బ్రిటిష్ ప్రభుత్వం చట్టబద్ధం చేయబోతున్నదని టాంజానియా ప్రతినిధి ప్రకటించిన తర్వాత ఈ తీర్మానం ప్రతిపాదించారు.

దానిపై బ్రిటిష్ ప్రతినిధి ఇవాన్ లార్డ్ ప్రసంగిస్తూ ధర్మకర్తృత్వ సంఘం ఇంతతొందరపాటుతో వ్యవహరించవలసిన అవసరం లేదని అన్నారు.

ప్రధాని విల్సన్‌కు రొడీషియా సమాధానం

సాలిస్‌బరీ, అక్టోబరు 25— రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై బ్రిటన్ ప్రతిపాదనలకు ఇయాన్ స్మిత్ ప్రభుత్వంచేసిన సమాధానం తీవ్రపరిణామానే కలదని అయితే, ఆ సమస్యపై మరింతగా సంప్రతింపులకు అవకాశం వున్నదని మొన్న ఇక్కడి విశ్వసనీయ వర్గాలవారు చెప్పారు.

లండన్‌కు నిన్న పంపిన సమాధానాన్ని రూపొందించడానికి తొమ్మిది రోజులు పట్టింది.

విజయవాడలో అగ్నిప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 25— నేటి మధ్యాహ్నం 12 గంటల సమయంలో కస్తూరిబా పేటలో అగ్నిప్రమాదం జరిగినది.

ఒక పక్కాయిల్లు పూర్తిగా దగ్ధమయినది. నాలుగు కుటుంబాలవారు నిర్వాసులయ్యారు.

సుమారు పది వేల రూపాయల ఆస్తి నష్టమయినది.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 43

Applications are invited for undermentioned posts. Age as on 1.1.65 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by separate addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 25th November, 1968 (9th December, 1968 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1, 3 and 6 temporary but likely to continue. Posts at S. Nos. 2, 4 and 5 temporary but likely to become permanent.

One post at S. No. 6 reserved for Scheduled Castes candidate if such a suitable candidate is available, otherwise is to be treated as unreserved. One post each at S. No. 2 reserved for Scheduled Castes and Scheduled Tribes candidates and applications are invited from such candidates only.

1. One Research Officer, Timber Mechanics Branch, Forest Research Institute & Colleges, Dehra Dun. Pay R

చెక్ పై దాడి వినోదం కోసం జరిగినదికాదట

తప్పనిసరి పరిస్థితులలో తాము జోక్యం చేసుకొన్నట్టు హంగరీ నాయకుని సమర్థన

బుడాపెస్టు, అక్టోబర్ 25—

చెకొస్లొవాకియాపై వార్సా సంధి రాజ్యాల దాడి "వినోదంకోసం జరిగినదికాదని, తప్పనిసరి పరిస్థితులలో జరిగినది"ని హంగేరియన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు జానోస్ కాదర్ నిన్న ఇక్కడ చెప్పారు

ఫ్యాక్టరీ కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ, చెకొస్లొవాకియా వ్యవహారాలలో తాము కోరుకున్న దానికంటె ఎక్కువగా చిక్కుకొని పోయామని ఆయన అన్నారు.

చెకొస్లొవాకియాలో పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించినందువలనే చెకొస్లొవాకియాలో మిగతా నాల్గుదేశాల సేనలతో పాటు హంగరీ సేనలుకూడా లోక్యం చేసుకున్నవని ఆయన అన్నారు.

జనవరికి ముందు చెకొస్లొవాకియా కమ్యూనిస్టులు జరిపిన దోరాటం నాయకత్వంలో లోపాలను అరికట్టడానికి జరిగినదిగా అవగాహన చేసుకొన్నామని ఆయన నట్టిదనిఅన్నారు.

చెకొస్లొవాకియాలో వార్సాసంధి రాజ్యాల సైనిక జోక్యాన్ని గురించి కాదర్ పెలిని జన్‌లో ప్రసంగించడం ఇదే మొదటిసారి

కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధి బృందం

చెకొస్లొవాకియాలో వార్సాసంధి రాజ్యాల జోక్యంవల్ల దెబ్బతిన్న కమ్యూనిస్టు పార్టీల మధ్య సమైక్యాన్ని పునరుద్ధరించడానికి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల శిఖరాగ్ర సభను సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయాలని హంగేరియన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కాదర్ పేర్కొన్నాడు.

తగిన సమయంలో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను ఏర్పాటు చేయవలసిన అవశ్యకత కలదని ఆయన అన్నాడు.

ట్యూబ్ చెక్‌కు సైనిక బిరుదు ప్రదానం

ప్రాస్, అక్టోబర్ 25— చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్‌కు "ఆర్డర్ ఆఫ్ సర్వీస్" బిరుదు ప్రదానం చేసినట్టు చెక్ వార్తాసంస్థ "సెటెకా" అన్న తెలియచేసింది.

చెక్ నాయకులతో రష్యన్ విదేశాంగ శాఖ ఉపమంత్రి చర్చలు

సోవియెట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి వాసిల్‌కుజ్నెట్సోవ్ నిన్న ఇక్కడ ఇద్దరు ప్రముఖ చెక్ నాయకులతో చర్చలు జరిపాడు

రవీంద్ర భారతి

అభివృద్ధిపరచాలని శ్రీ పి. రామస్వామి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25— రవీంద్ర భారతిని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ పి. రామస్వామి ప్రభుత్వాన్ని కోరాడు.

లైటింగ్, సౌండ్ సిస్టమ్‌లలో పున్న లోపాలను ఎత్తిచూపుతూ ఆయన ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించాడు.

అద్దెకు ఎక్కువగా వసూలు చేస్తున్నప్పటికీ, స్థానాల గడులు, బెంచ్లు సరిగ్గా లేవు. వీటిని సరిచేయడం లేదని, హాలును పరిమిత స్థితిలోవుండనంలేదని ఆయన ఆ విజ్ఞప్తి పత్రంలో తెలియజేశాడు.

ప్రొఫెసర్ రంగా జన్మదినం

హైదరాబాద్, అక్టోబర్ 25— ఒంగోలు జిల్లాకా స్వతంత్రపార్టీ నిర్వహణలో ఏప్రిల్ తేదీన స్వతంత్రపార్టీ పార్లమెంటరీ ప్రొఫెసర్ రంగా 69 వ జన్మదినోత్సవాన్ని జరుపుతారు.

గుజరాత్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ హెచ్. యం. పటేల్ "రంగా" భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. పార్టీ పక్షాన శ్రీ పటేల్ అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఎన్.కె. గోటు అధ్యక్షత వహిస్తారు.

ప్రొఫెసర్ రంగా పనావేళానికి హాజరవుతారు.

లైతులచే ట్రాక్టర్ల దిగుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25— వ్యవసాయదారులు కొనుగోలు చేసిన ట్రాక్టర్లను పరిమితంగా కొంత అవసరాలకు దిగుమతి చేసికొనడానికి అనుమతి ఇవ్వాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది

వాణిజ్య మంత్రిత్వశాఖ నేడు జారీచేసిన ప్రకటన ప్రకారం ప్రత్యేకమైన ఎగుమతి రకాల ట్రాక్టర్లు దిగుమతి చేసుకొనవచ్చు.

మాస్కోలో శ్రీ స్వర్ణసింగ్

రష్యన్ సైనికాధికారులతో తొలి చర్చలు ముగింపు

మాస్కో అక్టోబర్ 25— భారత రక్షణ శాఖ మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ నేడు మాస్కోలోని ప్రముఖ సైనిక అకాడెమీని సందర్శించాడు

శ్రీ సింగ్ ఇంతకుముందే సోవియెట్ రక్షణ శాఖ మంత్రి మార్షల్ గ్రెచ్‌కోతోను, ఇతర సైనికాధికారులతోను తొలి చర్చలు జరిపాడు.

ఉభయులకు ప్రయోజనకరమైన విషయాలను గురించి స్నేహపూర్వకంగా చర్చలు జరిగినట్లు సోవియెట్ అధికార వర్గాలు తెలియజేశాయి

భారత రాయబారి శ్రీ కేవల్‌సింగ్ కూడా ఆ సమావేశంలో పాల్గొన్నాడు.

రెడ్‌స్టార్ పత్రిక నేడు శ్రీ స్వర్ణసింగ్ రాకను అయిదు కాలాల హెడ్డింగ్‌తో ప్రముఖ పేజీలో విమానాశ్రయంలో శ్రీ స్వర్ణ సింగ్, మార్షల్ గ్రెచ్‌కోలు వున్న చిత్రంతో సహా ప్రచురించింది.

తమిళనాడులో దేవాలయాల పునరుద్ధరణకు ప్రపంచ వైజ్ఞానిక సమితి పూనుకొనే విషయంపై ప్రస్తుతం పారిస్‌లో సమావేశమై వున్న ఆ సమితి ఉర్వించాలని ముద్రాసు వార్త

ఉక్కు ఉద్యమం కేసులు

ఉపసంహరణ పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం హామీ

హైదరాబాద్, అక్టోబర్ 25— గాంధీ శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న దృష్ట్యా, ఉక్కు ఉద్యమం సందర్భంగా పెట్టిన పెండింగ్‌లో వున్న కేసులను ఉపసంహరించే సమస్యను గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఆ ఆందోళన సందర్భంగా పెట్టిన కేసులను ఉపసంహరించాలని, జైలు శిక్ష అనుభవిస్తున్న వారిని విడుదల చేయాలని శ్రీ ప్రత్తి శేషయ్య ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని విజ్ఞప్తి చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి యీ హామీని యిచ్చారు. జైలు శిక్ష అనుభవిస్తున్న వారి విడుదల విషయం కూడా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

అయితే ఉక్కు ఫ్యాక్టరీ శాఖ పట్నంలో పరాటు చేయాలని, ఆ పని కాని పక్షాన ప్రత్యామ్నాయంగా చేర్చాలని కేంద్రాన్ని గట్టిగా కోరాలని కూడా శ్రీ శేషయ్య ముఖ్యమంత్రిని కోరారు. నాల్గవ ప్రణాళికలో మరిన్ని కేంద్ర పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసే బట్టు కృషి చేయాలని కూడా ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం సందర్భంగా తమ ప్రాణాలను బలి యిచ్చిన వారి స్మృత్యర్థం విజయవాడ పోలీసుస్టేషన్లలో నవంబరు నెల మొదటి వారంలో అమర వీరుల దినోత్సవం పాటించాలని పార్టీ జరుపుతుంది.

అస్సాంలో కలరా వ్యాధి ఉధృతి

174 మంది మరణం

షిల్లాంగ్, అక్టోబర్ 25— అస్సాంలోని దార్జీలింగ్ సబ్‌డివిజన్‌లోను, గోల్పారా జిల్లాలోను కలరా వ్యాధివల్ల గత కొద్ది రోజులలో 174 మంది మరణించినట్టు అస్సాం ఆరోగ్య మంత్రి శ్రీ సి. ఎస్. పెరాన్ తెలియజేశారు.

గోల్పారా జిల్లాలో 340 మందికి కలరా సోకగా 128 మంది చనిపోయారని, దార్జీలింగ్ సబ్‌డివిజన్‌లో 87 మందికి సోకగా 61 మంది మరణించారని ఆయన చెప్పారు.

గోల్పారా జిల్లాలో రెండు లక్షలమందికి కలరా ఇంజక్షను వేసినట్లు ఆయన తెలియజేశారు.

బెంగాల్, పంజాబ్‌లలో మధ్యంతరం ఎన్నికలు

ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన జరగగలవని చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ సేన్‌వర్మ వెల్లడి

ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో కూడా ఫిబ్రవరి మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఎన్నికలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—

పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలలో మధ్యంతరం ఎన్నికలు వచ్చే ఫిబ్రవరి నెల తొమ్మిదవ తేదీన జరుగుతాయి.

ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల అధికారులతోను, బీహార్, నాగభూమి అధికారులతోను చర్చించిన మీమట, చీఫ్ ఎలెక్షన్ కమిషనరు శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ నేడీ విషయాన్ని ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో ఫిబ్రవరి 3, 5, 7, 9 తేదీలలో ఎన్నికలు జరగగలవని శ్రీ సేన్ వర్మ ప్రకటించారు.

ఈ నాలుగు రాష్ట్రాలలో మధ్యంతరం ఎన్నికల ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి పదవ తేదీన ప్రారంభం కాగలదని, మరుసటి రోజుతో సమాప్తం కాగలదని శ్రీ సేన్ వర్మ తెలియజేశారు.

ఎన్.జి.ఓ.ల నిరశన దీక్ష

హైదరాబాద్‌లో రెండవ రోజు కొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25— రాష్ట్ర ఎన్.జి.ఓ.ల తమ కోర్కెల సాధనకు దిగాల వారీగా ప్రారంభించిన నిరశన దీక్ష నేడు రెండవ రోజులో ప్రవేశించింది. నగరంలోని రెండవ దశం కేంద్ర కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆంజనేయులు నాయకత్వాన, ఇంకా అనేకమంది నగర సంఘం కార్యవర్గ సభ్యులు నేడు నిరశన దీక్ష చేపట్టారు. శాసనసభ్యులు శ్రీ జి. లక్ష్మన్న, శ్రీ డి. రత్న ప్రభృతి నేడు నిరశనదీక్ష పూనినవారిని కలుసుకొని తమ అభినందనలను తెలియజేశారు.

మూడవదశం ప్రధాన కార్యదర్శి శ్రీ దిత్యనారాయణ నాయకత్వాన రేపటినుంచి ప్రారంభిస్తుంది.

ఎన్.జి.ఓ.ల కోర్కెలను బలపరుస్తున్న నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సంఘ నాయకులు మద్దతు సంఘీభావ సూచకంగా రేపు ఒక రోజు ఉపవాసదీక్ష ప్రారంభిస్తారు.

నిరశనదీక్ష విరమణ సందర్భంగా రేపు నాయంత్రం అమ గంటలకు ఆంధ్ర సారస్వత హాల్ వద్ద సభ జరుగుతుంది.

ప్రధానమంత్రి న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25— పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో వరద ముంపుకు గురైన ప్రాంతాలలో రెండు రోజులపాటు పర్యటన చేసిన తరువాత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేటి మధ్యాహ్నం న్యూఢిల్లీ తిరిగి వచ్చారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం పరిష్కారం

ఢిల్లీలో సంయుక్త విధాయక్ దళ్ నాయకుల సంప్రతింపుల ఫలితంగా ఒప్పందం

మంత్రి పదవులకు రాజీనామా ఇవ్వరాదని జనసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—

మధ్యప్రదేశ్‌లో మంత్రివర్గం సంక్షోభం నేడు పరిష్కారమయిన సూచనలు కానవచ్చాయి మంత్రివర్గం "తాత్కాలికంగా" పైదొలగరాదని జనసంఘం నేటిరాత్రి నిర్ణయించింది

మధ్యప్రదేశ్‌లోని సంయుక్త విధాయక్ దళ్‌లోని సంక్షోభం నేటి రాత్రి ఇక్కడ పరిష్కారమైంది

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు జరపడానికి తగిన అవకాశం కూడా ఇవ్వాలని జనసంఘం పార్లమెంటు బ్యూరో నేటి రాత్రి నిర్ణయించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్, దళ్ నాయకులూ రాజమాత విజయరాజె సింధియా, జనసంఘం అధ్యక్షులు శ్రీ ఎ. బి. వాజ్‌పాయీల మధ్య నేటి రాత్రి రెండు గంటలసేపు సంభాషణలు జరిగిన అనంతరం దళ్‌లోని సంక్షోభం పరిష్కారమైంది.

సమావేశం నుంచి బయటకు వచ్చిన తరువాత శ్రీ వాజ్‌పాయీ, తమ పార్టీ పార్లమెంటరీ బోర్డు నేటి రాత్రికి సమావేశమయ్యేంత వరకు ఆగమని చెప్పనని అన్నారు. కాని సమావేశంలో పాల్గొన్న సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. జోషీ, "సంక్షోభం పరిష్కారమైంది"ని చెప్పారు.

చర్చల అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, మధ్యప్రదేశ్‌లోని రాజకీయ పరిస్థితిని గురించి కేంద్ర, రాష్ట్ర నాయకులతో తాము చర్చలు జరిపామని శ్రీ సింగ్, రాజమాత తెలియజేశారు.

సమన్వయ కమిటీ చేసిన నిర్ణయాలను అమలు జరపడంపట్ల చర్చల సందర్భంలో వాయకులు సంతృప్తి ప్రకటించినట్టు వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

అవినీతి నిర్మూలనకు అవసరమైన ఇతర చర్యలు తీసుకుంటామని తాము హామీ యిచ్చినట్టు కూడా తెలియజేశారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి తమ సంభాషణలో చర్చించలేదని శ్రీ సింగ్ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పశ్చిమ జర్మనీ అధికారిణి ఆత్మహత్య

బాన్, అక్టోబర్ 24— పశ్చిమ జర్మనీ అధికారిణి, మరి ఒకరు ఆత్మహత్య చేసుకొన్నట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేటి ఉదయం తెలియజేశారు.

నెల రోజులలో ఇది అయిదవ ఆత్మహత్య.

ఆత్మహత్య చేసుకున్న అధికారిణి పేరు శ్రీమతి ఎడెల్ ట్రాట్ (గవర్నమెంట్, ఆమె వయస్సు 52 సంవత్సరాలు.

వ్యక్తిగత కారణాల మూలంగా ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు. కాని ప్రజలు ఈ కారణాన్ని నమ్మడం లేదు.

రేవుల కమిషన్ సభ్యత్వానికి రాజీనామా

బొంబాయి, అక్టోబర్ 24— పెద్ద రేవుల కమిషన్ సభ్యత్వానికి అఖిల భారత రేవు పనివారల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. కుల్కర్ణి రాజీనామా చేశారు.

కమిషన్ కాలపరిమితిని పొడిగించే విషయంలో ప్రభుత్వ చర్యకు నిరసనగా శ్రీ కుల్కర్ణి రాజీనామా చేశారు.

కేరళలో ప్రస్తుత మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వోద్యోగుల, ఉపాధ్యాయుల జీతాలను హెచ్చించిన ఫలితంగా ప్రభుత్వానికి ఏటా 13.99 కోట్లు అదనంగా ఖర్చు అవుతున్నట్టు ఆర్థిక మంత్రి అసెంబ్లీలో ప్రకటించారు.

భూగర్భ జలాలను వెలికితీయడానికి కృషి

జైపూర్‌లో శ్రీ జగ్‌జీవన్ రామ్ వివరణ

నీటివనరులను సమకూర్చడానికి అధికప్రాధాన్యంఇవ్వాలనిసూచన

జైపూర్, అక్టోబర్ 25—

దేశంలో భూగర్భ జలాలు పుష్కలంగా లభించగలవని ఋజువైనదని, దాన్నిగురించి ఎట్టి సందేహం అవసరంలేదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ వివరించారు.

భూగర్భ జలాలను త్వరితంగా ఏ విధంగా వినియోగించాలన్నదే ప్రధానమైన సమస్య అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నాడు.

అనేక ఇతర దేశాలలో భూగర్భంలో అంతర్ప్రవాహం చాలా లోతున వుంటుందని కాని ఇండియాలో అందుకు భిన్నంగా చాలా ఎగువ భాగంలోనే భూగర్భజలాలు లభ్యం కాగలవని పెల్లడైనదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు.

సోవియెట్ యూనియన్‌లో భూగర్భ జలాలు 1200 నుంచి 1400 అడుగుల లోతున వున్నవని, కాని ఇండియాలో భూగర్భ జలాలు చాలా పై భాగంలోనే వున్నందున వాటిని వెలికి తీయడానికి ఎక్కువ శ్రమచెందనవసరంలేదని ఆయన చెప్పారు. అంతేకాకుండా లభ్యంకాగల భూగర్భ జలాలలో అధిక భాగం దుచికి చాలా తియ్యగా వుండగలవని, ఈ విషయంలో మన దేశం అదృష్టమైనదేనని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరించారు.

దేశాభివృద్ధి కృషిలో వ్యవసాయం ప్రముఖ పాత్ర వహించిందని, అందువల్ల నీటి వనరులను సమకూర్చడానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరిగాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటించాడు.

శ్రీ స్వర్ణ సింగ్ మాస్కో ఆగమనం

విమానాశ్రయంలో రష్యా రక్షణ మంత్రి స్వాగతం

మాస్కో, అక్టోబరు 24— ఇండియా రక్షణశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడిక్కడకు వచ్చాడు. రష్యాలో అధికారిహోదాలో ఏర్పాటింపడానికి వచ్చిన సైనిక ప్రతినిధి వరానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు.

సోవియెట్ రక్షణ శాఖ మంత్రి మార్షల్ గ్రెచ్‌కో ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

ఇండో - సోవియెట్ ప్రజల మధ్య స్నేహం, ఒకరినొకరు అర్థం చేసుకొనడంపైన శాంతి, అభివృద్ధి కోర్కెల ప్రాతిపదికపైన ఆధారపడి నిర్మితమైందని మార్షల్ గ్రెచ్‌కో తన స్వాగత వాక్యాలలో చెప్పారు.

ఇక్కడకు వచ్చిన వెంటనే శ్రీ స్వర్ణ సింగ్ రిష్యన్ రక్షణ శాఖ మంత్రితో కలుసుకొని సంభాషణలు జరిపారు. తదుపరి ఆయన గౌరవార్థం రిష్యన్ రక్షణ శాఖ మంత్రి యిచ్చిన విందుకు హాజరయ్యారు.

భారత - రష్యాల మధ్య తన రాక మూలంగా స్నేహ సుహృద్భావాలు, సహకారం మరింత బలిష్ఠ మౌతాయని ఆశిస్తున్నానని శ్రీ స్వర్ణసింగ్ అంతకు ముందు భారతీయ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

గ్రామీణ ప్రాంతంలో సాంఘిక విప్లవం

గాంధీ శతజయంతి సందర్భంలో ప్రారంభం కావాలని హైదరాబాద్ సదస్సు సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 24—

దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో సాంఘిక విప్లవంలో, గాంధీజీ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం కావాలని ఇక్కడ రెండు రోజులుగా జరిగి నేటితో ముగిసిన గాంధీ సిద్ధాంతాల సదస్సులో అభిప్రాయం వెలిబుచ్చారు.

గ్రామీణ ప్రాంతాలలోని ఉన్నత కులాలవారు ఎయివేటు బావుల వారుక, దేవాలయాల ప్రవేశ విషయాలలోను, చివరకు మొత్తం సాంఘిక జీవితంలోను హరిజనులకు సగౌరవ ప్రతిపత్తిని ఇవ్వడానికి స్వచ్ఛందంగా అంగీకరించేటట్టు చేయడం ద్వారా సాంఘిక విప్లవం తీసుకురావడానికి ప్రయత్నించాలని సదస్సునిపార్సు చేసింది. కాలం గడచినకొంది. పిల్లలను పెంచుకోవడం, వర్ణాంతర వివాహాలు చేసుకొనవచ్చునని కూడా సూచించింది.

హరిజనసేవక్ సంఘంవంటి స్వచ్ఛంద సేవా సంస్థలను బలపర్చి, ఈ విషయంలో నాయకత్వం వహించే అవకాశం కలుగజేయాలనికూడా సదస్సు భావించింది.

హరిజనుల పిల్లలకుపర్యంత ప్రాథమిక విద్య గట్టిగా అమలుజరపాలని, స్కాలర్‌షిప్‌లను ఉదారంగా ఇవ్వాలని, బంజరు భూముల పంపకం చేయడం వంటి సూచనలను కూడా సదస్సు చేసింది.

దేశంలో పెరుగుతున్న దౌర్జన్య ధోరణులను గురించి సదస్సు వివరంగా చర్చించింది. సమస్యలపరిష్కారం, సాంఘికమైన మార్పులు శాంతియుతంగా, అహింసాయుతంగా తీసుకొచ్చే విధంగా గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవకులు, సంస్థలు విస్తృతమైన ప్రచారం జరిపేటట్టు చూడాలని సదస్సు భావించింది

విద్యార్థులలో అహింసా సిద్ధాంతంపై విద్యావంతులు కలిగించడానికి పలువురు క్యాంపులు పెట్టి గాంధీజీ సిద్ధాంతాన్ని ప్రబోధించడానికి ప్రయత్నాలు చేయాలని కూడా సదస్సు సూచించింది. విద్యార్థులలో శాంతి సేవలను ఏర్పాటు చేయాలని కూడా సూచించింది.

మత సామరస్యాన్ని నాటించడానికి, ముఖ్యమైన పండుగలను వివిధ మతాల వారు సంయుక్తంగా జరిపేటట్టు స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యా సంస్థలు ప్రోత్సాహం ఇవ్వాలని కూడా సదస్సు సిఫార్సు చేసింది.

అమెరికాచే 14 మంది హానోయ్ నావికుల విడుదల

సైగాన్, అక్టోబర్ 24 — ఉత్తర వియత్నాం కోస్తా తీరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొన్న యుద్ధ విరమణ కాలంలో 14 మంది ఉత్తర వియత్నాం నావికులను అమెరికా మొన్న విడుదల చేసింది.

అమెరికా ప్రభుత్వం సుహృద్భావ సూచకంగా వారిని విడుదల చేసినట్టు అమెరికా సైనిక ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

అమెరికా విడుదల చేసిన ఈ 14 మందిని అమెరికా విధ్వంసక నౌకనుంచి ఒక మోటారు బోటులో తీరానికి పంపారు.

నావికులు సురక్షితంగా తీరానికి చేరడానికి వీలుగా అమెరికా, ఉత్తర వియత్నాం ప్రభుత్వాలు 36 గంటలపాటు యుద్ధ విరమణను అమలుజరిపాయి.

ఢిల్లీలో ఆరుబయలు నాటకశాల

రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీలో, అక్టోబర్ 24— రవీంద్రనాథ టాగోర్ విశ్వకవి అని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ నేడు ప్రస్తుతించారు.

ఇండియాలో పెద్దదయిన ఆరుబయలు నాటకశాలను రాష్ట్రపతి నేడు ప్రారంభోత్సవం చేశారు.

46 లక్షల రూపాయల వ్యయంతో తొమ్మిది వేల మంది కూర్చునే థియేటర్‌ను నిర్మించారు.

యూనివర్శిటీ స్థాయిలో బోధనా భాష సమస్య

జాతీయ సమైక్యతా మండలి స్థాయీ సంఘం చర్చించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—

జాతీయ సమైక్యత పెంపుదలకొరకై బోధనా భాష సమస్యను గురించి జాతీయ సమైక్యతా మండలి స్థాయీ సంఘం తన ప్రథమ సమావేశంలో చర్చ కొనసాగిస్తుంది.

స్థాయీ సంఘం సమావేశం వచ్చే శనివారంనాడు ఇక్కడ జరుగుతుంది.

విద్యా విధానం, ప్రచార సాధనాల విషయంపై ఉపసంఘం చేసిన సిఫారసులను గురించి చర్చ ప్రారంభించినప్పుడు ఈ సమస్య తలెత్తుతుంది.

విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనా భాష సమస్య, పాఠశాల విద్యా విధానంలో త్రిభాషా సూత్రం అమలు జరిపే విషయంపైనా ఉపసంఘం సిఫారసులు చేసింది.

శ్రీనగర్‌లో జరిగిన మండలి సమావేశంలో వ్యవధి చాలనందున ఈ సిఫారసులను గురించి చర్చించలేదు. స్థాయీ సంఘం యిప్పుడు వాటిని గురించి చర్చిస్తుంది.

స్థాయీ సంఘం సమావేశానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షత వహిస్తారు. కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కూడా సమావేశానికి హాజరౌతారు.

స్థాయీ సంఘంలో ఈ క్రిందివారిని సభ్యులుగా నియమిస్తూ ప్రధానమంత్రి ఇటీవల ప్రకటించారు.

శ్రీ పి. వి. గజేంద్ర గడ్కార్, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎస్. జి. గోరె (పి. ఎస్. పి) శ్రీ ఎస్. నిజలింగప్ప (కాం), శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ (జనసంఘ్), శ్రీ పి. సుందరయ్య (మార్క్సిస్టు), శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు), శ్రీ సి. ఎన్. అన్నాదురై, శ్రీ అర్. ఎస్. సింగ్‌దేవ్, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ అబ్దుల్ సలీం, శ్రీ ఫ్రాంక్ అంథోనీ, శ్రీ జి. జి. స్వెల్.

మతతత్వ సమస్య లోతుపాతులను గురించి జాతీయ సాయిలో అధ్యయనం చేయడానికి ఒక ఉపసంఘాన్ని స్థాయీ సంఘం ఏర్పాటు చేయవచ్చునని అనుకుంటున్నారు.

జాతీయ సమైక్యత పెంపుదలకు మండలి సూచించిన చర్యల అమలులో జరిగిన అభివృద్ధిని గురించి, శ్రీనగర్ సమావేశం ప్రకటించిన లక్ష్యాలను అమలుజరిపే విషయం గురించి కూడా స్థాయీ సంఘం సమావేశంలో చర్చిస్తారు.

బీహార్‌లో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

పరిశీలకుల బృందానికి శ్రీ సంజీవయ్య నాయకత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— మధ్యంతర ఎన్నికలలో బీహార్‌లో కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నిక చేయడానికి సిఫారసులుచేసే కాంగ్రెసు పరిశీలకుల బృందానికి కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య నాయకత్వం వహిస్తారు.

పరిశీలక బృందంలో మిగిలిన సభ్యులు లలిత్‌సేన్, ఎస్. ఎన్. బంకా, శ్రీరామ్ సహాయ్, రాధారమణ్.

పరిశీలకులను నియమించాలని బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గం కోరింది.

700 కోట్ల మేరకు దిగుమతుల తగ్గుదల

తీవ్రమైన ఆంక్షలు విధించిన ఫలితంగా

న్యూఢిల్లీ, అక్టోబరు 24—

దిగుమతులపై తీవ్రమైన ఆంక్షలను విధించడంలో 1967-68 లో మొత్తం దిగుమతుల లైసెన్స్‌ల విలువ 700 కోట్ల మేరకు తగ్గిపోయింది

1967-68 లో 1 110.39 కోట్ల విలువ గల 85 993 దిగుమతుల లైసెన్సులను జారీ చేశారు. 1966-67 లో 18.0.18 కోట్ల విలువ గల 1.57 167 లైసెన్సులను జారీ చేయడం జరిగింది

పరిశ్రమలకు ముడి వస్తువుల దిగుమతిలోను, భారీ యంత్రాల దిగుమతులలోను తగ్గుదల కన్పించింది

ఇంధనాల చెల్లింపుల కింద 63.39 కోట్ల మేరకు దిగుమతి లైసెన్సులు జారీ చేయడం జరిగింది.

1967-68 లో వివిధ యోగదానాలకు 300 43 కోట్ల మేరకు దిగుమతి లైసెన్సులు జారీ చేశారు. పరిశ్రమల ముడి వస్తువులు దిగుమతికి 221.99 కోట్ల రూపాయల మేరకు లైసెన్సులు ఇచ్చారు

ఈ పరిశ్రమలకు 49.77 కోట్లు, భారీ యంత్రాలకు 141.49 కోట్లు, ప్రభుత్వ వాణిజ్య సంస్థకు 116 26 కోట్ల రూపాయల మేరకు లైసెన్సులు ఇచ్చారు.

విదేశీ ఋణాల కింద 528.36 కోట్ల మేరకు వస్తువుల దిగుమతి జరిగింది.

మొత్తం 1110.39 కోట్లలో సుమారు 695.91 కోట్లు ప్రైవేటు రంగం కింద 414 48 కోట్లు ప్రభుత్వ రంగం కింద దిగుమతులు జరిగినవి

బెల్ అవీవ్ విమానాశ్రయంలో అగ్ని ప్రమాదం

బెల్ అవీవ్, అక్టోబరు 24— అగ్ని ప్రమాదంలో ఇక్కడ ప్రధాన విమానాశ్రయంలో భవనం పూర్తిగా దగ్ధమయింది.

విద్యుత్ సరఫరా వలన అగ్నిప్రమాదం సంభవించినదనే వార్తను పోలీసులు ఖండించారు. భూగర్భంలోని విద్యుత్తు కేబుల్స్‌లో "షార్ట్ సర్క్యూట్" వల్ల ప్రమాదం సంభవించి వుండవచ్చు.

వియత్నాంలో శాంతి స్థాపన

ప్రెసిడెంట్ జాన్సన్ వివరణ

వాషింగ్టన్, అక్టోబరు 24— వియత్నాం సమస్య పరిష్కారానికి దోహదం చేసే గణనీయమైన పరిణామం ఇంకా సంభవించలేదని ప్రెసిడెంట్ జాన్సన్ నేడు వెల్లడించారు.

"వియత్నాంలో శాంతి పునరుద్ధరణ" పట్ల ఎంతో ఆసక్తితో వున్నట్టు ప్రెసిడెంట్ జాన్సన్ పేర్కొన్నారు.

స్విట్జర్లాండ్, ఇండియాల మధ్య విమానం సర్వీసు

పెంచే విషయమై ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ అక్టోబర్ 24— ఇండియా, స్విట్జర్లాండ్‌ల మధ్య అదనంగా విమానం సర్వీసులను నడిపే విషయమై నేడిక్కడ సంభాషణలు ప్రారంభమైనవి.

ఈ చర్చలలో పాల్గొంటున్న స్విస్ ప్రతినిధివర్గానికి స్విస్ ప్రభుత్వం ఫెడరల్ ఎయిర్ ఆఫీసు డైరెక్టర్ డాక్టరు డబ్ల్యు. గుర్టిమాన్ నాయకులు.

భారత ప్రతినిధివర్గానికి భారతపౌరవిమాన యానశాఖ కార్యదర్శి

మెదక్ జిల్లాలో భూసార రక్షణ కార్యక్రమాలు

రు. 260 వేలను ఖర్చుపెడుతున్నట్టువార్త

సంగారెడ్డి అక్టోబరు 25—

మెదక్ జిల్లాలో అయిదు వేల ఎకరాల విస్తీర్ణంలో భూసార రక్షణ కార్యక్రమం అమలుజరుగుతున్నదని, ఇందుకు రు. 260 వేలు ఖర్చుకాగలవని మొన్న ఇక్కడ ఆ శాఖ సహాయాధికారి శ్రీ డి. సత్యేంద్రరావు వివరించారు.

ప్రస్తుత ఋతు పరిస్థితులలో సుమారు 170 వేల మంది పేదవారికి ఈ కార్యక్రమం కింద వచ్చే జూన్ వరకు జీవనోపాధి కల్పించగలమని ఆయన చెప్పారు.

వ్యవసాయ భూములు వర్షపు నీటివలన కోతలకు గురవుతున్న పరిస్థితులను పరిశీలించి పరిష్కారాన్ని కనుగొనే నిమిత్తం 1965.66 లో మెదక్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా చేపట్టి, 1966-67 లో భూసార రక్షణ కేంద్రం శాశ్వతంగా స్థాపించి, పని సాగిస్తున్నారని శ్రీ సత్యేంద్రరావు వివరించారు.

భూసార, భూగర్భజల పరిరక్షణ కార్యక్రమం ద్వారా లాభాలు వున్నాయని రైతులు గుర్తించి, ఆ కార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని శ్రీ రావు తెలియజేశారు.

ఈ కార్యక్రమం ప్రస్తుతం సంగారెడ్డి, జోగిపేట, నారాయణఖేడు, మెదక్, సిద్దిపేట తాలూకాలలో ముమ్మరంగా నాగుతున్నదని ఆయన వెల్లడించారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి సంఘం

కృష్ణాజిల్లాలో స్థాపన

గుడివాడ, అక్టోబరు 25— ముఖ్యంగా సహకారేతర రంగంలో చేనేత పరిశ్రమను అభివృద్ధిపరచుకునే లక్ష్యంతో కృష్ణాజిల్లాలోని మూడు జీవర్సు గుడివాడలో సమావేశమై గుడివాడ కార్యస్థానంగా "కృష్ణాజిల్లా చేనేత పరిశ్రమాభివృద్ధి సంఘం" ఏర్పాటు చేసుకుని, ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీ గోలి వీరరాఘవయ్య (ప్రెసిడెంటు) శ్రీ రాచాన్తుల మామిళ్ళయ్య వైస్—ప్రెసిడెంటు శ్రీ పందం వెంకటలక్ష్మారావు సెక్రటరీ, శ్రీ తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, శ్రీ కొసనం కుటుంబరావు అసిస్టెంటు సెక్రటరీలు. శ్రీ పందం సుబ్బారావు, శ్రీ నాగిలి గురుపాదం కార్యవర్గం సభ్యులు.

మండపేట పురపాలక సంఘం కార్యదర్శికి వీడ్కోలు

తాడేపల్లిగూడెం, అక్టోబరు 25— తూర్పు గోదావరి జిల్లా మండపేట పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ జి రాజశేఖరగుప్తా పురపాలక శాఖమంత్రి కి కార్యదర్శిగా హైదరాబాద్ బదిలీ అయిన సందర్భంగా మండపేట పురపాలక సంఘ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు సంయుక్తంగా మొన్న వీడ్కోలు సభ జరిపారు.

సభకు పురపాలక సంఘం చైర్మన్ శ్రీ వేగుళ్ళ వీరరాజు అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పాలదర్ల ఎనసరమన్న, సభ్యులు శ్రీ పి. సత్యనారాయణమూర్తి, కార్యదర్శి శ్రీ రాజశేఖరగుప్తా సేవలను కొనియాడారు.

ఉద్యోగుల తరపున పురపాలకసంఘం పేషేదారు శ్రీ కె. దలపతిరావు బిల్లింగ్ ఇన్స్పెక్టరు శ్రీ టి. వి. అప్పారావు కార్యదర్శి గుణగుణాలను ప్రస్తుతించారు.

పురపాలక సంఘం వర్క్సు సూపరింటెండెంటు శ్రీ ఎ. వి. సుబ్బారావు అభివందనలతో సభ ముగిసినది.

శ్రీ గుప్తా స్థానే శ్రీ కె. దలపతిరావు కార్యదర్శి బాధ్యతలను స్వీకరించారు.

ఆచార్య భన్సాలీ సేవాగ్రాం పయనం

విజయవాడ, అక్టోబరు 25—రాష్ట్ర హరిజన సేవక్ సంఘం అధ్యక్షులు మహాత్మాగాంధీ శిష్యులు ఆచార్య భన్సాలీ సేవాగ్రాం ఆశ్రమం నుంచి ఈనెల అరవ తేదీన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి హరిజనాభ్యుదయ కార్యక్రమాలను ప్రచారం చేశారు.

ఆచార్య భన్సాలీ తమ పరివారం సమేతంగా 17 తేదీన రైలులో సేవాగ్రాం బయలుదేరి వెళ్ళబోవుచు హైదరాబాద్ రైలు స్టేషన్‌లో ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

మంత్రి శ్రీ సిద్దారెడ్డి రాష్ట్ర సర్వోదయ మండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ ఉటుకూరి నరసింహారావు శాసనసభ్యుడు శ్రీ కత్తుల శాంతయ్య, శ్రీ బతరాజు రామారావు, శ్రీ బండ్రా సత్యనారాయణ ప్రభృతులు స్టేషన్ కువచ్చి ఆయనను పాగనంపారు.

రాజోలు కాలేజి ప్రిన్సిపాల్ పదవీ విరమణ

రాజోలు అక్టోబరు 25—స్థానిక డాక్టరు వి ఎస్. కృష్ణ ప్రభుత్వ కళాశాల స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. వి. దాకో గత 15 వ తేదీన ఉద్యోగ విరమణ చేసి ఎదవ అధ్యాపకులు శ్రీ సుబ్రహ్మణ్యంగారికి బాధ్యత వప్పగించిన సందర్భంగా విద్యార్థి సమితి వారు ఆయన గౌరవార్థం అల్పాహార విందు చేశారు.

ప్రొద్దుటూరులో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సాంస్కృతిక సంఘానికి ప్రారంభోత్సవం

ప్రొద్దుటూరు, అక్టోబరు 25 —స్థానిక కళాకారులు కొండపేరి దీపావళి పండర్యంగా 'నటస్మాట్' 'వద్య శ్రీ' అవార్డు గ్రహీత శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పేర సాంస్కృతిక సంఘాన్ని ప్రారంభించారు. సభకు శ్రీ బి. ఎస్. నారాయణ అధ్యక్షత వహించారు. సభకు శ్రీ పాణ్యం చంద్రమౌళి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. శ్రీ శివరామశాస్త్రి శ్రీ అక్కినేని గుణగణాల గురించి ఉపన్యసించారు.

ఈ సాంస్కృతిక సమితికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు : గౌరవఅధ్యక్షులు శ్రీ డి. శ్రీనివాసులు. అధ్యక్షులు : శ్రీ ఎ శివరామయ్యశాస్త్రి ఉపాధ్యక్షులు : శ్రీ ఎస్. పుల్లయ్య. ప్రధాన కార్యదర్శి : శ్రీ జి. గోవిందస్వామి, సహాయ కార్యదర్శి: శ్రీ వి. భాషాసీ, కోశాధికారి : శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం.

పబ్లిక్ వర్క్సు శాఖ ఉద్యోగుల సంఘం

కర్నూలు జిల్లాలో నూతన కార్యనిర్వాహక వర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 25 —జిల్లా పబ్లిక్ వర్క్సు శాఖ ఉద్యోగుల సంఘం సాధారణ సమావేశం మొన్న ఇక్కడ జరిగినది. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రసూల్ సాహెబ్, తదితరులు మాట్లాడారు.

తమ సంఘానికి ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు : గౌరవ అధ్యక్షులు : శ్రీ ఎస్. రఘురామిరెడ్డి అధ్యక్షులు: శ్రీ ఆర్. అన్నయ్య. ఉపాధ్యక్షులు : శ్రీ టి. రామన్న. శ్రీ పి. వి. రంగయ్య. ప్రధాన కార్యదర్శి : శ్రీ బి. నాగరాజారావు. కార్యదర్శులు : శ్రీ బి. టి. వి. సత్యబాబు శ్రీ ఎం. డి. వాయక్, కోశాధికారి; శ్రీ వి. కాశయ్య మరి 21 మంది సభ్యులు.

సంచిక ఆవిష్కరణ

బాపట్ల, అక్టోబరు 25—సుప్రసిద్ధ మానవతావాది కీర్తిశేషులు శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి సంస్మరణసంచిక ఆవిష్కరణ సభ 26 వ తేదీ సాయంత్రం అయిదుగంటలకు గుంటూరు శ్రీ ఏకా దండయ్యపంతులు హాలులో జరుగుతుంది. రాజ్యసభ సభ్యులు, "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. కొండాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. ఎం. తాయ్కుండే ఉపన్యసిస్తారు.

హైదరాబాద్‌లో గో సంవర్ధక వారోత్సవాలకు గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

క్రమశిక్షణకు దూరమౌతున్న అధునాతన నాగరికత

అది బాలబాలికలను దెబ్బతీస్తున్నదని బందరు రోటరీక్లబ్బులో హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, అక్టోబరు 25—

అధునాతన నాగరికత క్రమశిక్షణను మింగివేస్తున్నదని, అది మన బాల బాలికలను దెబ్బకొడుతున్నదని నిన్న ఇక్కడ రోటరీ డిస్ట్రిక్టు గవర్నరు శ్రీ సోలీపాస్రీ హెచ్చరించారు

స్థానిక రోటరీ క్లబ్బు సభ్యుల సమక్షంలో డాక్టరు ఎల్. పి. ఎస్. పాండురంగారావు వేళంపురమందిరంలో క్లబ్బు ప్రెసిడెంటు డాక్టరు తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతను జరిగినది.

శ్రీ సోలీపాస్రీ ముఖ్య అతిథిగా పాల్గొని బాల బాలికల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అరికట్ట కూడదని, కాని, వారి నిర్బంధాలను తుది రూపకల్పనగా గుర్తించరాదని, వారి ఆశయాలు, ఆశలు బాల్యదశలో వుంటాయని వివరించారు.

బందరు రోటరీ క్లబ్బు ఇప్పటివరకు నిర్వహించిన అనేక ప్రజాహిత కార్యక్రమాలను ఆయన ప్రస్తుతించారు. కీర్తిశేషులు డాక్టరు చిలంకుర్తి సుబ్బారావు స్మృతికి ఆయన జోహారు అర్పించారు.

గవర్నమెంటు ప్లీడరు శ్రీ గుండా రంగనాయకులు, ఉమాగోల్డు అధినేత శ్రీ తోట రామచంద్రరావు, శ్రీ కె. సంజీవ్‌కుమార్ గార్లను కొత్త సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు.

1951 నుంచి రోటరీ సాధించిన ప్రగతిని పొందుపరచిన సూవెనీరును రోటరీ గవర్నరు ఆవిష్కరించారు.

చిలకలపూడిలో డాక్టరు చిలంకుర్తి సుబ్బారావు స్మారక బస్సుషెల్టరుకు ఆయన కంకుస్థాపన చేశారు జార్జి కారొనేషన్ స్కూలులో నిర్మించిన రోటరీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

గవర్నరు గ్రూప్ రిప్రజెంటేటివ్ శ్రీ జి. వి. గున్నయ్యచెట్టి రోటరీ గవర్నరును పరిచయం చేశారు. కార్యదర్శి శ్రీ వి. జగన్నోహనరావు నివేదికను సమర్పించారు. శ్రీ ఎం. శేషాచలం ప్రార్థన వ్యాసావళి చదివారు. క్లబ్బు కార్యక్రమాలను శ్రీ లింగశెట్టి శ్రీధరనాయుడు సమీక్షించారు. ఉపాధ్యక్షులు

"రాజకీయాలకు అతీతంగా విద్యార్జనపట్ల ఆసక్తి"

అమరావతి కాలేజీలో విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ శ్రీ రామకృష్ణప్రసాద్ హితవు

అమరావతి, అక్టోబరు 25—ధరణికోట అమరావతి ఆర్. వి. వి. ఎస్. కాలేజి విద్యార్థి సంఘానికి ఆంధ్రయూనివర్సిటీ సిండికేట్ సభ్యులు శ్రీ ఎస్. ఆర్. వై. రామకృష్ణ ప్రసాద్ మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

సభకు గుంటూరు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసరు సచ్చిదానందమూర్తి అధ్యక్షత వహించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. రాధాకృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ రామకృష్ణ ప్రసాద్ ప్రసంగిస్తూ, విద్యార్థులు రాజకీయాల జోలికి పోకుండా విద్యార్జనకు కృషి చేయాలని ఉద్బోధించారు. కొత్తగా నెలకొల్పిన ఈ కాలేజి త్వరలోనే అన్ని రంగాలలోను ముందంజ వేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రొఫెసరు సచ్చిదానందమూర్తి అమరావతి ప్రాచీన వైభవాన్ని గురించి చెప్పారు. ఈ కళాశాల స్థానిక ప్రజల అవసరాలను తీర్చగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులు వందన సమర్పణం చేశారు.

ఈ ఉత్సవం ముగిసిన తర్వాత కాలేజి పాలకవర్గం సభ్యులు శ్రీ బి. సుబ్బయ్య, డాక్టరు ఎం. శేషగిరిరావు శ్రీ జి. లక్ష్మయ్య శ్రీ పి. అప్పారావు, శ్రీ వి. వీరభద్రరావు అతిథులకు కొత్తగా నిర్మించిన కాలేజి భవనాలను చూపారు.

సోంపేట కాంగ్రెసు కార్యవర్గం ఎన్నిక

సోంపేట, అక్టోబరు 25— పట్టణ కాంగ్రెసు ప్రాథమిక సభ్యులు మొన్న శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ సానా వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమయారు. ఈ కింది వారు ఆ యా పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికయారు :

శ్రీ నిండిపి రామస్వామి—అధ్యక్షులు, శ్రీ మల్లా అప్పలస్వామి— ఉపాధ్యక్షులు, శ్రీ సానా వీరభద్రరావు—ప్రధాన కార్యదర్శి.

శ్రీయుతులు తుమ్మిడి మోహనరావు, బత్తుల పీతయ్య, కొత్తకోట వెంకటరత్నం, సిరిపురం గురుమూర్తి అదారి, మంజాల రామమూర్తి, ఊలే కూర్మయ్య, దేవాడ రామమూర్తి, చెరుకుపల్లి పాపారావు. సభ్యులు.

బారువ

బారువ, అక్టోబరు 25 — పట్టణ కాంగ్రెసు సంఘం ప్రాథమిక సభ్యులు శ్రీ సానా వీరభద్రరావు అధ్యక్షతన మొన్న సమావేశమయి ఈ క్రిందివారిని ఆయా పదవులకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం ఎన్నికల నిబంధనావళి 31—ఎ ప్రకారం బారువ పట్టణ కాంగ్రెసు సంఘంగా ఎన్నుకొన్నారు. ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

శ్రీ ఎల్. ఎస్. పాణిగ్రహి—అధ్యక్షులు, శ్రీ పాలిశెట్టి వల్లభరాయుడు—ఉపాధ్యక్షులు, శ్రీ తెప్పల జనార్దనం—ప్రధానకార్యదర్శి.

కాకినాడలో గాంధీజి శతజయంత్యుత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 25— గాంధీ శతజయంత్యుత్సవాలను జరపడానికి పట్టణ కాంగ్రెసు నిశ్చయించినది. ప్రారంభ సభ 17 వ తేదీ సాయంత్రం జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు శ్రీ మొసలికంటి తిరుమల రావు అధ్యక్షతన జరిగినది. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావు స్వాగతం పలికారు.

రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీరుద్రరాజు రామలింగరాజు మాట్లాడుతూ దౌర్జన్యంవలన దౌర్జన్యమే లభిస్తుందని, గాంధీజీ అహింసామార్గాన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నామని, ఆయన దైవాంశసంభూతుడని అభివర్ణించారు.

పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ తోట రామస్వామి తమ ఉపన్యాసంలో గాంధీజీ తాము విశ్వసించినదానిని ఆదరించి ఆశయాలను ప్రజలకు ప్రబోధించారని అన్నారు.

శ్రీ చింతా సుబ్బారావు కూడా సభలో మాట్లాడిన పిదప కార్యదర్శి శ్రీ చోడిపల్లి హనుమంతరావు వందన సమర్పణం చేశారు.

రుద్రవరంలో గాంధిజయంతి

నందిగామ, అక్టోబరు 25— ఇక్కడికి సమీపాన గల రుద్రవరంలో గాంధీ శతజయంత్యుత్సవం యువజన సంఘం ఆధ్వర్యాన ఇటీవల జరిగినది.

యువజన సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎం. వెంకటప్పయ్య అధ్యక్షతన జరిగిన సభలో నందిగామ కాలేజి లెక్చరరు శ్రీ జి. నరసింహారావు, సమితి అప్పర్ ప్రయిమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. జె. కృష్ణమూర్తి, శ్రీ ఎస్. హనుమంతరావు, శ్రీ వి. నాగేశ్వరరావు గాంధీజీ ఆశయాలు, జీవితచరిత్ర గురించి ఉపన్యసించారు.

యువజన సంఘం సహాయ కార్యదర్శి శ్రీ కె. శీతారాములు విచేదికను సమర్పించారు, శ్రీ వి. హనుమంతరావు వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసినది.

గోసంరక్షణ వారోత్సవం

బందరు, అక్టోబరు 25— కృష్ణాజిల్లా జనసంబంధాల శాఖ ఆధ్వర్యాన మొవ్వ పంచాయతీ సమితికి చెందిన గూడపాలెం గోసంరక్షణ వారోత్సవం జరిగినది. కార్యక్రమాలకు కుత్తివ పశు సంపర్క కేంద్రం వారు సహకరించారు.

శ్రీ గుత్తా సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ జిల్లా జనసంబంధాల అధికారి శ్రీ పి. రామలింగారెడ్డి కార్యక్రమాల ఆవశ్యకతను వివరించారు. శ్రీయుతులు జి. వెంకట్రామయ్య, బి. కోటయ్య, బి. సత్యనారాయణ, శంకరరావు ప్రభృతులు ప్రసంగించారు.

పాటలు, నాటకాల పోటీలు

బందరు, అక్టోబరు 25— కృష్ణా జిల్లా మొవ్వ పంచాయతీ సమితికి చెందిన అయ్యంకిలో సమితి జనసంబంధశాఖ వారి ఆధ్వర్యాన స్థానిక శ్రీ లాల్‌బహదూర్ యువజన సంఘం వారి సౌజన్యంతో యువకులకు పాటలు, నాటకాలలో పోటీలను నిర్వహించారు.

సభకు శ్రీ సోమంచి రామం అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు బి. ఆర్థర్ పాల్, ఎం. ఎల్. ఎన్. శాస్త్రి ఉపన్యసించారు. యువజన సంఘం అధ్యక్షులు శ్రీ కోటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ సత్యనారాయణ, వి. ఎల్. దబ్బు, శ్రీ బాల కోటయ్య అన్ని ఏర్పాట్లు చేశారు.

చిలకలపూడిపాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు

బందరు, అక్టోబరు 25— చింతలపూడిలోని శ్రీ పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలను 30 వ తేదీనుంచి వచ్చేనెల అయిదవతేదీ వరకు భారీ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ప్రతిరోజు భజనలు, హరికథా కాలక్షేపాలు, ధనలక్ష్మి, విఠల్ కోటి పూజలు, పారాయణ, సహస్ర దీపారాధన, మొదలయిన కార్యక్రమాలను నిర్వహిస్తారు.

వచ్చేనెల అయిదవ తేదీన సముద్రస్నానం, గోపాలకాలమహోత్సవం, ఈనెల 30 వ తేదీన అంబారీ మహోత్సవం, 31 వ తేదీన బ్రహ్మోత్సవం ప్రత్యేక కార్యక్రమాలు.

భక్తులందరికి వసతులను దేవాలయ పాలకవర్గం వారు ఏర్పాటు చేస్తున్నారు.

అనంతపురంజిల్లా గ్రామంలో హత్య

హైదరాబాద్, అక్టోబరు 25 — అనంతపురంజిల్లాలోని పత్తూరుకు చెందిన పదిహేడు మందితో కూడిన ఒక ముఠా మంగళవారం రాత్రి తమ గ్రామానికి దగ్గరలో వున్న ఒక పొలంలో మారణాయుధాలతో బోయనుకన్న అను సూరయ్యను హత్య చేసినట్లు ఆరోపించబడింది.

దుండగీళ్ళ వ్యక్తి కూడా అదే గ్రామానికి చెందినవాడని ఇక్కడికి అధికారరీత్యా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

కర్నూలు, నెల్లూరులలో అజాద్ హింద్ ప్రభుత్వం రజతోత్సవ కార్యక్రమాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 25— "నేతాజీ సుభాస్‌చంద్రబోస్ అజాద్‌హింద్ ఫౌజు ప్రభుత్వ కార్యకలాపాలవల్లనే మన దేశ స్వాతంత్ర్యోద్యమానికి అనుకూల వాతావరణం ఏర్పడినది" అని సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి మొన్న జిల్లా పరిషత్తు హాల్‌లో అజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ అభిభాషించారు.

శ్రీ అబ్దుల్‌గఫూర్, కేంద్ర క్షేత్ర సమాచార శాఖాధికారి శ్రీ నర్రాపల సుబ్బారావు ప్రభృతులు సభలో ఉపన్యసించారు.

వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వాలాది రామయ్య బహుమతి ప్రదానం చేశారు.

సహాయ జనసంబంధ శాఖాధికారి శ్రీ బి. నరసింహారెడ్డి వందన సమర్పణం చేశారు.

నెల్లూరు

నెల్లూరు, అక్టోబరు 25—నెల్లూరు జిల్లా జనసంబంధ శాఖ ఆధ్వర్యాన అజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవకార్యక్రమం ఇక్కడ మొన్న జరిగినది. జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ చంద్రమౌళి అధ్యక్షత వహించారు. నెల్లూరు పురమందిరంలో బహిరంగసభ జరిగినది సర్వశ్రీ రేవాల లక్ష్మీనరసారెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య, గుర్రం సుబ్బరామయ్య, కారాబత్తిన చిన్నయ్య, బి. వెంకటేశ్వర్లు, విద్యార్థులు సభలో ప్రసంగించారు.

నేతాజీ సుభాస్‌చంద్రబోసు ఆధ్యాన్నవని చేసిన శ్రీ దాదుషాను శ్రీ రేవాల లక్ష్మీనరసింహారెడ్డి సన్మానించారు. శ్రీ దాదుషా అజాద్ హింద్ ఫౌజ్ గురించి, వారు ఎదుర్కొన్న సమస్యలను విశదీకరించారు.

భీమదేవరపల్లి

భీమదేవరపల్లి, అక్టోబరు 25—కరీంనగరంజిల్లా. భీమదేవరపల్లి సమితిలో అజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవం జరిగినది. పాఠశాల విద్యార్థులు ప్రభాత ఫేరీ జరిపారు.

జనసంబంధ శాఖ తరపున సమితి సహాయ జనసంబంధాధికారి శ్రీ ఎస్. నరసింహస్వామి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

ఇల్లెందు

ఇల్లెందు, అక్టోబరు 25—ఖమ్మం జిల్లా ఇల్లెందు సమితి కార్యాలయంలో అజాద్ హింద్ ఫౌజు రజతోత్సవాలను ఏర్పాటు చేశారు.

బహిరంగసభకు బి. డి. ఓ. శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ జి. అచ్చుత రామారావు, శ్రీ వి. రామారావు మొదలయినవారు అజాద్ హింద్ ఫౌజు నిర్మాణం గురించి చెప్పారు.

నాగలాపురం

పిచ్చాటూరు, అక్టోబరు 25— వందాయతి సమితి జనసంబంధశాఖ వారి ఆధ్వర్యాన నాగలాపురంలో అజాద్‌హింద్ ఫౌజు రజతోత్సవం జరిగింది. శ్రీ కె. రంగరాజు సభకు అధ్యక్షత వహించారు. జనసంబంధ శాఖాధికారి శ్రీ కె. వెంకట్రామ నాయుడు స్వాగతం పలికారు. శ్రీ ఎస్. సీతారామయ్య ప్రార్థనాగీతంతో సభ ప్రారంభమయింది. సాటిక మెడికల్ ఆఫీసరు డాక్టరు శ్రీ వి. సత్యనారాయణ, తదితరులు ఉపన్యసించారు.

నందిగామ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, అక్టోబరు 25— అజాద్ హింద్ ప్రభుత్వ స్థాపన రజతోత్సవ కమిటీ ఆధ్వర్యాన రజతోత్సవం మొన్న ఇక్కడి గాంధి చౌకులో జరిగినది. సభకు పంచాయతీ సర్పంచ్ శ్రీ సుంకర సుబ్బారావు అధ్యక్షత వహించారు. బ్లాకు జనసంబంధ శాఖ సహాయాధికారి శ్రీ వేట వెంకట్రామయ్య స్వాగతం చెప్పారు.

శాసనసభ్యులు శ్రీ అడ్డుబిల్లి సూర్యనారాయణరావు, బ్లాకు దేవాదాయశాఖ అధికారి శ్రీ ఎ.పి. ఎస్.ఎస్.ఎస్.మూర్తి, మాజీ అజాద్‌హింద్‌ఫౌజు సైనికుడు శ్రీ పారం ప్రకాశం, స్థానిక కాలేజి లెక్చరరు శ్రీ పైడిశెట్టిరావు, ప్రదేశ్ రైతు రక్షణ సంఘం కార్యదర్శి శ్రీ కొడూరగిరి కృష్ణమోహనరావు సభలో ఉపన్యసించారు.

జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 25 — అజాద్ హింద్ తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణ రజతోత్సవ సందర్భంగా ఏర్పాటైన సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన పశ్చిమ గోదావరిజిల్లా జంగారెడ్డిగూడెంలో సభ జరిగినది సభకు శ్రీ లంకపల్లి సర్వేశ్వర దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ అల్లూరి వెంకటనరసింహరాజు సుభాస్‌చంద్రబోసు భారతదాతకి చేసిన విశిష్ట సేవలను వివరించి విప్లవ సందర్భాలలో నేతాజీ చేసిన ప్రసంగాలను చదివి వినిపించారు. కార్యదర్శి శ్రీ చెరుకూరి సుందరరావు వందన సమర్పణం చేశారు.

బందరు

మచిలీపట్టణం, అక్టోబరు 25—మచిలీపట్టణంలో అజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయి. కృష్ణాజిల్లా రజతోత్సవ కమిటీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది.

జిల్లా జనసంబంధశాఖ సహాయ అధికారి శ్రీ వి. రామలింగారెడ్డి స్వాగతం చెప్పారు.

ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ కొడాలి ఆంజనేయులు సభకు అధ్యక్షత వహిస్తూ, విద్యార్థులు నేతాజీ జీవితాన్ని చదివి అర్థం చేసుకొనాలని ఉద్బోధించారు.

ఇటువంటి ఉత్సవాలవల్ల మన నాయకుల త్యాగాలను యువకులు గ్రహించగలరని శ్రీ ఎ. ఎస్. అవధాని పేర్కొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలిచినవారికి బహుమతులను పంచారు.

శ్రీ కె. కృష్ణమూర్తి వందన సమర్పణం కావించారు.

సాలూరు

సాలూరు, అక్టోబరు 25— శ్రీకాకుళం జిల్లా సాలూరు పట్టణంలో జన సంబంధ శాఖ వారి ఆధ్వర్యాన మొన్న అజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవ కార్యక్రమాలను జరిపారు. స్థానిక మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ అల్లు ఎర్రునాయుడు జండాను ఎగురవేశారు. శ్రీ తిరుమలరెడ్డి తిరుపతి బహుమతి ప్రదానం కావించారు.

ఆకాశవాణి

ఆదివారం
అక్టోబర్ 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 యువవాణి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 3.00 వేదిక . నాటిక సా॥5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.15 రూపకము 6.45 సమస్యాపూరణం 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 8.00 చిత్రతరంగిణి 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రికా, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.15 బాలవినోదం, 3.00 వివేదిత నాటిక సా॥ 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ప్రసంగం, 7.30 చిత్రసీమ 8.25 ఈ మాసపుపాట, 8.30 పాటలు, 9.00 అంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రికా. 11.30 అంగ్లంలో వార్తలు, 11.40 జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

మ॥ 2.00 చిత్రపటాలే, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంధసంగీత్, 2.30 బచ్చోంకేలియే, సా॥ 9.00 చిత్రపటాలే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.50 వాద్యసంగీతం, 7.30 చిత్రగానం, 8.00 మెల్లిశై, 10.15 వాయిద్యసంగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥12.00 పి. ఎల్. సరస్వత

"సంగీత శిక్షణకోసం విద్యార్థినులు రావడంలేదు"

వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించవలెనని కర్నూలులో స్త్రీల కాలేజి ప్రిన్సిపాల్ విజ్ఞప్తి

శారదా సంగీత కళాశాలకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు అక్టోబరు 25— "మా కాలేజీలో సంగీత శిక్షణకు అన్నివసతులు వున్నప్పటికి ఒక్క విద్యార్థిని కూడా ఆ సబ్జక్టును తీసుకోలేదు" అని మొన్న ఇక్కడ శారదా సంగీత కళాశాల ప్రారంభోత్సవం సభలో స్థానిక మహిళాకళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. హేమలత వెల్లడించి, అందుకు తమ విచారం వెలిబుచ్చారు.

"దీనికి తల్లిదండ్రుల దాస్యత కూడా కొంత వుంటుంది. సంగీతం వలన భవిష్యత్తులో లాభం వుండదని వారి వాదన అనుకుంటాను."

"కాగా,మా మహిళా కళాశాల అధ్యాపకులో అంతా కలసి సంగీతం శిక్షణ నేర్చుకోవలెనని తీర్మానించాము. నేటి యువతీ యువకులు శాస్త్రీయ సంగీతానికంటె సినిమాసంగీతానికే ప్రాధాన్యతఇస్తున్నారు.", అని ఆమె అన్నారు.

"శాస్త్రీయ సంగీతాన్ని ప్రతి పాఠశాలలోను నేర్పించవలెనంటే. అది సాధ్యమయే పనికాదు" అని జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి శారదా సంగీత కళాశాల ప్రారంభోత్సవం సభకు అధ్యక్షత వహిస్తూ వ్యక్తం చేశారు.

"ప్రజలు సంగీతాన్ని అభిమానించి సహకరించినప్పుడే సంగీత కళాశాలను పోషించ వలసివస్తుంది. అని "గాన కళా ప్రపూర్ణ" డాక్టరు శ్రీపాద వినాకపాణి కళాశాలను ప్రారంభిస్తూ అభిభాషించారు.

సభ కర్నూలు టౌన్‌హాల్‌లో జరిగినది. కళాశాల కార్యనిర్వాహకవర్గం అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మీపతి స్వాగతం ఎలికారు.

సభలో శ్రీ లక్ష్మీరెడ్డి కూడా ప్రసంగించారు.

ఈ కళాశాలలో గాత్రం. వీణ. వీణ, మృదంగం, నృత్యంలో శిక్షణ ఇస్తారు.

శ్రీ ఎం. డి. వై. రామమూర్తి వందన సమర్పణం చేశారు.

సికింద్రాబాద్ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నేదునూరి కృష్ణమూర్తి బృందం వారు సంగీత కచ్చేరి చేశారు

కళాశాల కార్యవర్గం సభ్యులు గా ఈ కిందివారు వుంటారు; అధ్యక్షులు: శ్రీ జి. లక్ష్మీపతి. కరస్పాండెంటు: శ్రీ వి. రామకృష్ణ. కోశాధికారి: శ్రీ కె.వి. సత్యనారాయణ. సభ్యులు: శ్రీయుతులు కె వి. కృష్ణమూర్తి. టి వి. శివయ్య. ఆర్. రామకృష్ణారెడ్డి. టి. వీరయ్య. వై. రామదాసు లిట్టు.

అమలాపురంలో శృంగేరి పీఠాధిపతి జన్మదినోత్సవం

అమలాపురం, అక్టోబరు 24— స్థానిక శ్రీ శంకర మఠంలో మొన్న శృంగేరి పీఠాధిపతులు అభినవ విద్యా తీర్థస్వామి 52వ జన్మదినోత్సవం జరిగినది. శ్రీ బాలను అన్నన్నగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీపాద కర దండిమోళి ప్రారంభోపన్యాసం చేశారు.

శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుత దేశ నీతిలో నాడుగు మఠాలఆచార్యుడు ప్రధానమైన ఆదేశాన్ని దేశానికి ఇవ్వడానికి సరయిన సమయం వచ్చినదని అన్నారు.

ఒలింపిక్స్ పతకాలు

మెక్సికో, అక్టోబర్ 25— ఇక్కడజరుగుతున్న 19 వ ఒలింపిక్ క్రీడోత్సవాలలో ఇప్పటివరకు వివిధ దేశాలకు లభించిన స్వర్ణ, రజత, కాంస్య పతకాల వివరాలివి:

దేశం	స్వ	ర	కా	మొత్తం
అమెరికా	37	24	31	92
రష్యా	16	21	17	54
ఫ్రాన్స్	7	1	5	13
బ్రిటన్	4	5	3	12
హంగరీ	6	7	9	20
రుమేనియా	3	3	2	8
జపాన్	6	2	4	12
ఇరాన్	2	1	2	5
కీన్యా	3	4	2	9
ఇథియోపియా	1	1	.	2
జమైకా	.	1	.	1
మెక్సికో	1	2	.	3
యుగోస్లావియా	1	1	1	3
టునీసియా	1	.	1	2
ఆస్ట్రియా	.	2	1	3
పోలెండు	4	0	9	3
హాలెండు	3	3	1	7
ఆస్ట్రేలియా	5	6	4	15
పశ్చిమ జర్మనీ	4	7	8	19
స్వీడన్	2	1	1	4
ఇటలీ	2	4	9	15
చెకోస్లోవాకియా	4	1	1	6
తూర్పు జర్మనీ	5	5	6	16
నెదర్లాండ్సు	3	3	1	7
బెల్జియం	.	1	2	3
ఫిన్లెండు	1	1	1	3
డెన్మార్కు	1	4	2	7
నార్వే	.	1	.	1
అర్జెంటీనా	.	.	2	2
తైవాన్	.	.	1	1
ఉగాండా	0	0	1	1
కొరియా	0	0	1	1
బెల్జియం	.	1	1	2
టర్కీ	2	.	.	2
న్యూజిలాండ్	1	.	2	3
క్యూబా	.	2	.	2
స్విట్జర్లాండ్	.	1	4	5
మంగోలియా	.	1	3	4
బల్గేరియా	.	3	3	6
కెనడా	.	2	.	2

హైదరాబాద్ రంజీ ట్రోఫీ జట్టు

కెప్టెన్‌గా జయసింహ ఎన్నిక

హైదరాబాద్, అక్టోబర్ 25— దక్షిణ మండలం రంజీట్రోఫీ పోటీలు గుంటూరులో ఆంధ్రతో పోటీ చేయనున్న హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా ఎం. ఎల్. జయసింహ నియమితులైనారు. ఈ పోటీ నవంబర్ 2, 3, 4 తేదీలలో జరుగుతుంది.

హైదరాబాద్ జట్టులో నల్గురు టెస్టు క్రీడాకారులు జయసింహ. ఎబ్రాడీ సుహాబ్, అబ్బాస్, అలీబేగ్, అబిద్ అలీవున్నారు.

శాశ్వతరీతిగా ఎన్నికైన క్రీడాకారుల పేర్లు: జయసింహ (కెప్టెన్) పటౌడీనవాబ్: అబ్బాస్ అలీబేగ్, అబిద్ అలీ. కృష్ణమూర్తి, గోవిందరాజ్. వహీద్ యూసఫ్. సంతోష్‌రెడ్డి. హబీబ్‌ఖాన్. కౌశల్ మెహతా. ముంతాజ్ హుస్సేన్. ప్రభాకర రాజు ముంతాజ్ అలీబేగ్, సుల్తాన్ సలీమ్.

ఈ పోటీలో పాలొనే 11 మంది పేర్లను నవంబర్ రెండవ తేదీన ప్రకటిస్తారు.

ఒలింపిక్ హాకీ సెమి ఫైనల్స్‌లో ఇండియాపై ఆస్ట్రేలియా విజయం

మరొక పోటీలో పశ్చిమ జర్మనీని ఓడించి పాకిస్తాన్ ఫైనల్స్‌కు రాక

మెక్సికోసిటీ, అక్టోబర్ 25— 1928 లో ఒలింపిక్ హాకీక్రీడలు ప్రారంభమైనప్పటి నుంచి హాకీలో మొట్టమొదటిసారిగా ఇండియా సెమీ ఫైనల్స్‌లో ఓడిపోయింది

ఒక సెమీఫైనల్స్‌లో ఇండియాను, ఆస్ట్రేలియా 2-1 తేడాలో ఓడించగా, మరొక సెమీఫైనల్స్‌లో పశ్చిమ జర్మనీని పాకిస్తాన్ 1-0 తో ఓడించి ఫైనల్స్‌కు చేరింది

ఒలింపిక్ హాకీ చరిత్రలో ఇండియా ఓడిపోవడం ఇది మూడవసారి. 1960 ఒలింపిక్స్ హాకీ ఫైనల్స్‌లో పాకిస్తాన్ జట్టుతో ఓడిపోగా. ఈసారి ఒలింపిక్స్‌లో మొదటిపోటీలో న్యూజిలాండ్‌తోను. సెమీ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాతోను ఇండియా ఓడిపోయింది.

ఇండియా హాకీజట్టు కనీసం కాంస్యపతకాన్ని అయినా గెలుచుకొనాలంటే మరొక సెమీఫైనల్స్‌లో పాకిస్తాన్‌తో ఓడిపోయిన పశ్చిమ జర్మనీని ఓడించవలసింది.

భారత హాకీజట్టు సెమీ-ఫైనల్స్‌లో ఓడిపోవడంతో 19 వ ఒలింపిక్ క్రీడోత్సవాలలో కనీసం రజత పతకాన్ని గెలుచుకొనే అవకాశాలు కూడా మృగ్యమైనట్టు కానింపవచ్చు.

నిన్న ఆస్ట్రేలియాలో జరిగిన హాకీ పోటీ మొదటి సగం పూర్తి అయ్యేసరికి ఇండియా ఒక గోలుచేసి ఆస్ట్రేలియాపై ఆధిక్యతలో వున్నది.

అయితే, రెండవ సగంలో ఆస్ట్రేలియా కూడా ఒక గోలు చేయడంతో రెండు జట్టులు సమఉజ్జీ అయినవి. ఆ తర్వాత ఆదనంగా ఇచ్చిన వ్యవధిలో ఆస్ట్రేలియా జట్టు మరొక గోలుచేసి, ఒలింపిక్ హాకీ విజేతలుగావున్న భారతదేశాన్ని ఓడించారు.

భారత హాకీజట్టు: మువీర్ సైన్, గురుబక్స్. ప్రీతిపాల్ బల్బీర్ (సర్వీసెస్). అజిత్‌పాల్. హర్మన్, బల్బీర్ (రైల్వే). పీటర్, హర్విందర్, ఇందర్, బర్నీమ్.

ఆస్ట్రేలియా జట్టు: డియరింగ్. మాసన్, గ్లెన్‌క్లాస్. జి. పియర్స్, జె. పియర్స్. హైగ్, మార్టిన్, ఇవాన్స్, రిలే. విలాన్, స్మార్ట్.

పాకిస్తాన్ విజయం

రెండవ సెమీఫైనల్‌లో పాకిస్తాన్ జట్టు పశ్చిమజర్మనీని 1-0 గోలు తేడాతో ఓడించి, ఫైనల్స్‌కు చేరింది. మామూలు వ్యవధిలో ఏ జట్టు ఒక్క గోలు కూడా చేయనందువల్ల ఇచ్చిన అదనపు వ్యవధిలో పాకిస్తాన్ జట్టు పశ్చిమజర్మనీని 1-0 గోలుతో ఓడించింది.

గత ఒలింపిక్స్‌లో రజత పతకాన్ని గెలుపొందిన పాకిస్తాన్ ఇప్పుడు ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాతో రేపు అడవలసి వున్నది.

తృతీయ, చతుర్థ స్థానాలను తేల్చుకొనడానికి ఇండియా, పశ్చిమ జర్మనీలు నేడు ఆడతాయి.

పాకిస్తాన్, పశ్చిమ జర్మనీల మధ్య జరిగిన పోటీలో మొదటి సగభాగంలోనే పాకిస్తాన్ కార్నర్స్‌నుంచి గోలుకొట్టడానికి పాకిస్తాన్‌కు రెండు అవకాశాలు లభించినవి. కాని వాటిని వారు ఉపయోగించుకొనలేక పోయారు.

ఆట ప్రారంభమైన మొదటి పది నిమిషాలలో ఎవరూ గోలు చేయలేదు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 25—

వెండి 1 కిలోగ్రామ్	555.00
10 గ్రాములు	5.60

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	400.00
పాలకొల్లులో	390.00
అమలాపురంలో	380.00

ధాన్యం (కొత్తవి)

అత్కుట్లి 100 కి.గ్రా.	51.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అత్కుట్లి	105.00
నెంబర్లు	118.00

అపరాలు

కందులు	111.00
మినుములు	115.00
పెసలు	107.00
శనగలు	98.00
వేరుశనగ కూరె	870.00

తెనాలి ప్రాంత వాసుల మూత్రవ్యాధి (డయాబిటిస్) రోగులకు సదవకాశం!

పంచదార • అన్నము నిషేధంలేదు

మూత్రవ్యాధి నివారణలో భారత దేశ మంతటా వారి వంశపారంపర్యా ప్రసిద్ధిగాంచిన శ్రీ ఎస్, ఎం, కాద్రి తెనాలి ప్రాంత వ్యాధి బాధితుల కోరికపై ఇప్పుడు తెనాలి క్యాంపులో వున్నారు. కొద్ది మోతాదులతోనే గుణం కనిపించగల ఈ మందును వెంటనే పొందండి.

సంప్రదించువేళలు: ఉ॥ 9 మంది 1 గం॥ వరకు, సా॥ 4 గం॥ మంది 7 గం॥ల వరకు.

యమ్. యస్. పాషా, మేనేజరుక్యాంపు: శ్రీనివాస లాడ్జింగ్, జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎదురుగా, బోస్‌రోడ్, తెనాలి

N. B.: శ్రీ ఎస్. ఎమ్. కాద్రి ఎక్కడ కక్కడ వ్యయముగా వైద్యం చేస్తున్నారు. కొంటె ఎవరైనా వారి రిపబ్లికేటివ్‌లనిగాని, మేనేజరులనిగాని వచ్చి మందు ఇవ్వజూపినచో నమ్మవద్దని ఇదే మనవి.



లోతుగా డ్రిల్ చేయండి
త్వరగా డ్రిల్ చేయండి
బాగా డ్రిల్ చేయండి
ఇందుకు సాటిలేనిది...

వాల్టాస్ 160-H మోడల్ డ్రిల్
నుయ్యిని త్రవ్వుటకు
అత్యుత్తమమైనది
— 457.5 మీటర్ల లోతు వరకు డ్రిల్ చేయును

- వాటంతట అవే పనిచేసే వక్కలు
- హైడ్రాలిక్ రిట్రాక్టరీ రోటరీ టేబుల్
- గట్టి రాయిలో కూడ లోతుగా డ్రిల్ చేయుటకు డిజైన్ చేయబడినది

తమ్మకము తర్వాత వీటికి సర్వీసు
చివ్వడానికి వాల్టాస్ వారికి
దేశమంతటా ఏర్పాట్లు గలవు



ఇతర వివరములకు వీరికి వ్రాయండి:
వాల్టాస్ లిమిటెడ్, మైనింగ్ అండ్ కన్స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ డివిజన్
హెడ్ ఆఫీసు: బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి 1
37/డి బాపూజీ రోడ్, సికింద్రాబాద్ 3



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-2
Editor: Narla Venkateswara Rao